తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం | సూర్యపేట | యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం 24 ఏప్రిల్ 2026 | పేజీలు : 8



# రైతు కంట కన్నీరు రాకూడదు

- ❍కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక వసతులపై కలెక్టర్ కఠిన ఆదేశాలు
- ❍ధాన్యం కొనుగోలు కేంద్రాలపై జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీలు
- ❍రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలపై తక్షణ స్పందన
- ❍అలసత్వం ప్రదర్శించిన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ



**పినపాక, ఏప్రిల్ 23(జనంసాక్షి):** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం భద్రాచలం మృణల్ శ్రేష్ఠ తో కలసి పినపాక, కరకగూడెం మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పినపాక మండలంలోని ఏడుళ్ల బయ్యారం, పోతిరెడ్డిపల్లి, గోపాలరావుపేట, బోటిగూడెం కేంద్రాలను పరిశీలించారు.ఏడుళ్ల బయ్యారం కేంద్రంలో నిల్వలో ఉన్న ధాన్యాన్ని పరిశీలించి తేమ శాతం (మాయిశ్చర్ కంటెంట్)ను తనిఖీ చేశారు. కేంద్రంలో మౌలిక సదుపాయాలు సక్రమంగా లేకపోవడంపై అధికారులను ప్రశ్నించారు. రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడిన కలెక్టర్‌కు, 20 రోజులుగా ధాన్యం కొనుగోలుకు తీసుకువచ్చినా అధికారులు స్పందించడం లేదని, మిల్ ట్యాగింగ్ పూర్తి కాలేదని కారణాలు చెబుతున్నారని రైతులు వివరించారు. దీనిపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ బాధ్యులపై షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. తహసీల్దార్‌లు ప్రతిరోజూ తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు.

పోతిరెడ్డిపల్లి వద్ద రైతులు కలెక్టర్ వాహనాన్ని ఆపి తమ సమస్యలను తెలియజేయగా, కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కాలేదని పేర్కొన్నారు. దీనిపై వెంటనే స్పందించిన కలెక్టర్, తక్షణమే కొనుగోళ్లు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత డీసీఎంఎస్ అధికారిపై వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సూచించారు. బోటిగూడెం, బట్టుపల్లి కేంద్రాల్లో కూడా రైతులతో మాట్లాడిన కలెక్టర్, వారికి అందుతున్న సదుపాయాలు, ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. రైతులకు నీడ, తాగునీరు, తూకం యంత్రాలు, టోకెన్ విధానం వంటి అన్ని మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రైతుల నుంచి ధాన్యం మిగతా 9లో

## నాణ్యతతో కూడిన పనులు
# త్వరగా పూర్తి చేయండి



### మోడల్ హౌసింగ్ కాలనీ త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
### రామస్వామి గుట్ట వద్ద ఇందిరమ్మ ఇండ్లను పరిశీలీన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**హుజూర్ నగర్, (జనంసాక్షి):** హుజూర్ నగర్ రామస్వామి గుట్టవద్ద 110 ఎకరాలలో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌసింగ్ కాలనీని త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోనీ రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీని, ఎలక్ట్రిసిటీ, స్ట్రీట్ లైట్, గ్రీనరీ, త్రాగునీరు, పైలాన్ స్తూపం, సభాస్థలి పరిశీలించి మిగిలి పోయిన పనులను త్వరిత గతిన నాణ్యతతో పూర్తి చేయాలని వేసవికాలంలో ఎండలు ఎక్కువగా ఉన్నందు వలన గ్రీనరీలో నాటిన మొక్కలకు నీరు అందించి మొక్కలు ఎండిపోకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, అత్యంత అర్హులైన వారికి ప్రాధాన్యం ఇచ్చి, సూక్ష్మంగా పరిశీలించి ఎటువంటి అవకతవక లకు తావు లేకుండా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు హౌసింగ్ పీడీ సిద్ధార్థ, హర్టికల్చర్ పిడి నాగయ్య, సంబంధిత శాఖల అధికారులు గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవల్లో అలసత్వం వద్దు:కలెక్టర్

- ❍ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు రోగులకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలి
- ❍హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
- ❍తనిఖీ సమయంలో అందుబాటులో లేని డాక్టర్లు
- ❍డాక్టర్ల గైర్హాజరు పట్ల కలెక్టర్ ఆగ్రహం : కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**హుజూర్ నగర్, (జనంసాక్షి):** ప్రభుత్వ ఆసుపత్రిలలో వైద్యులు రోగులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని, లేదంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. గురువారం హుజుర్ నగర్ (ప్రాంతీయ వైద్యశాల) ఏరియా ఆసుపత్రికి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ ఆసుపత్రిని తనిఖీ చేసిన సమయంలో డాక్టర్లు మిగతా 9లో

# వినియోగదారుల మన్ననలు పొందాలి



వార్తా లోపలి పేజీలో



# పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం అందించాలి

**సూర్యాపేట(జనంసాక్షి):** పిల్లల ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో అవసరమని మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని 41వ వార్డు అంగన్వాడి కేంద్రంలో జరిగిన పోషణ్ పక్వాడా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పిల్లల ఆరోగ్యాభివృద్ధికి పౌష్టికాహారం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచే సరైన ఆహారపు అలవాట్లు పెంపొందితేనే పిల్లలు శారీరకంగా, మానసికంగా బలంగా ఎదుగుతారని అన్నారు.పిల్లలకు పాలు, గుడ్లు, పండ్లు, కూరగాయలు, పప్పులు వంటి పోషకాహారం ప్రతిరోజూ అందించాలని సూచించారు. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీల సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడి టీచర్ సుకన్య, మల్లమ్మ, వార్డు ఆఫీసర్ శ్వేత, ఏఎన్ఎంలు, ఆశాలు, ఆర్పీలు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# "చేతికి పని - జీవితానికి వెలుగు"

## జన శిక్షణ సంస్థాన్ నిరుపేదల జీవితాల్లో నిశ్శబ్ద విప్లవం







**ఖమ్మం,ఏప్రిల్ 23(జనంసాక్షి)**

దేశంలో అనేక కుటుంబాలు పేదరికం, అక్షరాస్యత లోపం, అవకాశాల కొరతలతో చీకట్లో మగ్గుతున్న వేళ? ఒక చిన్న ఆశాకిరణంలా వెలుగొందుతోంది జన శిక్షణ సంస్థాన్ మినిస్ట్రీ అఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంట్రెప్రేంయూర్షిప్ ఆధ్వర్యంలో స్థానిక సంభాని గగర్లో నడుస్తున్న ఈ కార్యక్రమం ఎంతో మంది నిరుపేద మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతుంది. పరిమిత కాలం శిక్షణలో భాగంగా ఇక్కడ ఇంటిలో ఉండే మహిళలకు కుట్టు శిక్షణలో నిపుణురాలైన నవిత, బ్యూటీషియన్ స్రవంతి ల ద్వారా కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ మాటలకే పరిమితం కాకుండా, నిజ జీవితాలను మార్చే శక్తిగా మహిళలను తీర్చిదిద్దుతోంది. గ్రామీణ ప్రాంతాల్లోనూ, పట్టణాల అట్టడుగు వర్గాల్లోనూ చదువు మధ్యలో మానేసిన యువత, ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న మహిళలు, ఇవాళ ఏమీా ద్వారా కొత్త దారి కనిపెడుతున్నారు. వారి ఇంటి దగ్గరే శిక్షణ అందిస్తూ కుట్టు, బ్యూటీషియన్ పనులు, చిన్న నైపుణ్యాలను నేర్పిస్తోంది. ఒకప్పుడు రోజువారీ కూలి కోసం ఎదురు చూసిన చేతులు. ఇప్పుడే ఆత్మవిశ్వాసంతో స్వయం ఉపాధిని నిర్మిస్తున్నాయి. ఒకప్పుడు ఆర్థికంగా బలహీనంగా ఉన్న కుటుంబాలు ఇప్పుడే గౌరవంగా జీవిస్తున్నాయి. ఈ మార్పులో ముఖ్యంగా మహిళల పాత్ర విశేషం. ఇంటి పనులకే పరిమితమైన వారు భవిష్యత్తులో కుటుంబానికి ఆధారంగా మారుతున్నారు.తమ చేతులతో సంపాదిస్తూ? పిల్లలకు మంచి భవిష్యత్తు అందించనున్నారు. వారిలో కనిపిస్తున్న ఆత్మగౌరవం ఈ పథకం నిజమైన విజయానికి నిదర్శనం.

**జన శిక్షణ సంస్థాన్ మహిళలకు ఎంతో అండ:కుట్టు శిక్షణలో నిపుణురాలైన నవిత**

జన శిక్షణ సంస్థాన్ లక్ష్యం స్పష్టంగా ఒకటే? "స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి? జీవనోపాధి ద్వారా గౌరవం." అందించే లక్ష్యంతో ముందుకుపోతుందని, ఇది మహిళలకు ఎంతో అండగా ఉంటుందని కుట్టు శిక్షణ అందిస్తున్న నవిత అన్నారు. కనీసం కత్తెర కూడా పట్టుకోలేని మహిళలు మా దగ్గర శిక్షణ పొందిన తరువాత నైపుణ్యం కలిగిన మహిళలుగా తయారై తమ కాళ్లపై తాము నిలబడుతున్నారని ఆమె తెలిపారు. సమాజంలో మార్పు పెద్ద పెద్ద మాటలతో రాదని, చిన్న నైపుణ్యాలతో పెద్ద జీవితాలను నిర్మించే ఇలాంటి కార్యక్రమాలతోనే వస్తుందని ఆమె చెప్పారు.

**మహిళలకు అపూర్వ అవకాశం:బ్యూటీషియన్ స్రవంతి**

జన శిక్షణ సంస్థాన్ ద్వారా ఇప్పటివరకు రెండువేల మందికి వరకు శిక్షణ ఇచ్చామని, ఇక్కడ 45 రోజుల శిక్షణ అనంతరం కొంతమంది దాతల సహకారంతో కుట్టు మిషన్లు కూడా అందించనున్నట్లు స్రవంతి తెలిపారు. ఒక చిన్న శిక్షణ ఒక పెద్ద మార్పుకు నాంది అవుతుందని, ఒక చిన్న అవకాశం ఒక కుటుంబం భవిష్యత్తును మార్చుతుందని ఆమె చెప్పారు. ఇలా అనేక జీవితాల్లో వెలుగు నింపుతూ, "చేతికి పని ? జీవితానికి గౌరవం" అనే నినాదాన్ని జన శిక్షణ సంస్థాన్ నిజం చేస్తోందని ఆమె తెలిపారు.



## గోడిశాల రామనాథం జిల్లా ఉపాధ్యక్షులు కావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు

### కష్టపడ్డ ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుంది: సర్పంచ్ అలివేలు

**పినపాక, ఏప్రిల్ 23 (జనంసాక్షి):**

ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం అధిష్టాన నిర్ణయం మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల పినపాక సర్పంచ్ అలివేలు, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వ్యక్తికి ప్రతిక్షణం అందుబాటులో ఉంటుందని, దానికి నిదర్శనమే గోడిశాల రామనాథానికి ఉపాధ్యక్ష పదవి ఇవ్వటమని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు గోడిశాల రామనాథం మాట్లాడుతూ తనకు జిల్లా ఉపాధ్యక్షులు ఇవ్వడం పట్ల సహకరించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి, రెవిన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ పోదేం వీరయ్య కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తన కష్టాన్ని పార్టీ గుర్తించిందని, అందుకే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ అరిగెల అలివేలు, ఉప సర్పంచ్ బోడ తిరపతయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల స్వతంత్ర రెడ్డి, కొంపెల్లి నగేష్, సోంబోయిన ప్రసాద్, కొండేరు సంపత్, మార్త మనోజ్, బాలసాని నరసింహులు, వేముల వరప్రసాద్, కోన శీను, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు బహుమతులు అందజేసిన ప్రధానోపాధ్యాయురాలు

**తుర్కపల్లి ,ఏప్రిల్ 23( జనంసాక్షి)**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రధానోపాధ్యాయురాలు అరుణ అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశా లలో చదువుకున్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. రెండవ తరగతి మొదటి ర్యాంకు సాధించిన జివిలికపల్లి వాసవి, రెండవ ర్యాంకు తేజశ్రీ మూడవ ర్యాంకు ఫాతిమా, లకు బహు మతులు అందజేశారు. అనంతరం నాలుగవ తరగతి విద్యార్థులు 5వ తరగతి విద్యార్థులకు తుది వీడుకోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ప్రాథమిక పాఠశాల నుండి ఉన్నత పాఠశాలకు విద్య అభ్యసించడానికి వెళ్తున్న విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్య క్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీనాదేవి ,రజియా సుల్తానా, రాధిక, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందాం

## వ్యకాస రాష్ట్ర నాయకులు యర్రా శ్రీనివాసరావు



**ఖమ్మం రూరల్,ఏప్రిల్ 23 (జనంసాక్షి):**

కమ్యూనిస్టుల కృషితో యూపీఏ-1 ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కార్మికులంతా ఐక్యంగా ఉండి కాపాడుకుందామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు సూచించారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించుకోవాలని కోరుతూ వ్యకాస ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని జలగం నగర్ వద్ద గల ఎంపీడీవో కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో కార్యాలయ సూపర్డెంట్ పద్మావతీ కి అందజేశారు.ఈ సందర్భంగా సంఘం మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో యర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ...బీజేపీ అధికారం చేపట్టాక ఉపాధి హామీ పథకాన్ని లేకుండా చేసేందుకు మోడీ అనేక కుట్రలు చేసిన కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో పథకం పేరు మార్చి పైశాచిక ఆనందం పొందు తున్నాడని విమర్శించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి పాత పేరు నే కొనసాగించి ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించకపోతే వ్యకాస ఆధ్వర్యంలో అన్ని గ్రామీణ కార్మిక సంఘాలను ఐక్యం చేసి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం డివిజన్ కార్యదర్శి నంద్ర ప్రసాద్,సంఘం నాయకులు పగిడిపల్లి ఉపేందర్,గుంటి వెంకన్న, కత్రం ఉపేందర్, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు నందిగామ కృష్ణ,రైతు సంఘం జిల్లా నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు,ఐద్వా జిల్లా నాయకురాలు పెండ్యాల సుమతీ,గిరిజన సంఘం జిల్లా నాయకులు జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ,ఏపూరి వరకుమార్,చావా నాగేశ్వరరావు, మల్లబోయిన రాజశేఖర్, ఏటుకూరి ప్రసాదరావు,మొరబోయిన పుల్లయ్య,దుండిగల రాంబాబు,గుద్దటి నాగయ్య, మొక్క నాగేశ్వరరావు, గడ్డం రామారావు,గోగుల నాగరాజు,శ్రీనివాసరావు, వినయ్,వెంకటేశ్వర్లు, చామకూరి చేగువేరా,బొజ్జా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోషణ పక్వాడా ముగింపు వేడుకలు

**మాడుగులపల్లి, ఏప్రిల్ 23( జనం సాక్షి):**

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ భవనంలో గురువారం పోషణ పక్వాడా ముగింపు వేడుకలను అత్యంత వేడుకగా నిర్వహించారు. ఈ నెల 9వ తేదీ నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమాలు నేటితో విజయవంతంగా ముగిశాయి ఈ ముగింపు సభలో సర్పంచ్ ఆరూరి నరేష్, సి.డి.పి.ఓ చంద్రకళ, ఎస్.ఐ కృష్ణయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా సర్పంచ్ ఆరూరి నరేష్ మాట్లాడుతూ గ్రామాల్లోని చిన్నారుల ఎదుగుదలలో అంగన్‌వాడీల పాత్ర మరువలేనిదని కొనియాడారు టీచర్లు, ఆయాలు కలిసి పిల్లల ఆలనాపాలనా చూస్తూ, అమ్మలాంటి ప్రేమను పంచుతూ వారి శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని అభినందించారు సి.డి.పి.ఓ చంద్రకళ మాట్లాడుతూ గత 15 రోజులుగా మండలంలో పోషణ పక్వాడా కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేశామన్నారు మాడుగులపల్లి మండలాన్ని బాల్య వివాహ రహిత మండలంగా మార్చడానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు ఎస్.ఐ కృష్ణయ్య మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా పోలీసు శాఖ నుండి పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు అనంతరం అంగన్‌వాడీ తల్లులకు శ్రీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు ప్రీ-స్కూల్ పూర్తి చేసుకున్న చిన్నారులకు అసెస్మెంట్ కార్డులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్లు జి. లక్ష్మి, నాగమణి, గ్రామ కార్యదర్శి షేక్ ఖాసిం, తాసిల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ రమణి, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీలు, కిషోర బాలికలు చిన్నారులు పాల్గొన్నారు.



# గర్భిణీలకు అండగా గ్రామ పంచాయతీ: చింతకానిలో పోషణోత్సవం

## చింతకానిలో పోషణ్ పక్వాడ వేడుకలు - సామూహిక సీమంతాలతో గర్భిణీలకు గౌరవం

## పోషణ్ పక్వాడ అనేది కేవలం ఒక కార్యక్రమం కాదు - సమాజఆరోగ్యానికి బలమైన పునాది : సర్పంచ్ కిలారు మనోహర్



**చింతకాని , ఏప్రిల్ 23(జనంసాక్షి)**
చింతకాని గ్రామ పంచాయతీ కార్యాలయంలో 8వ పోషణ్ పక్వాడ కార్యక్రమం సందర్భంగా సామూహిక సీమంతాల వేడుకను సర్పంచ్ కిలారు మనోహర్ అధ్యక్షతన అంగరంగ వైభవంగా నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు సంప్రదాయబద్ధంగా సీమంతం నిర్వహించి ఆశీస్సులు అందించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా సర్పంచ్ కిలారు మనోహర్ మాట్లాడుతూ, “పోషణ్ పక్వాడ అనేది కేవలం ఒక కార్యక్రమం కాదు, సమాజ ఆరోగ్యానికి బలమైన పునాది. గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్యం బాగుంటేనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుంది. అందుకే కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది 15 రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజల్లో పోషకాహారం, పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తోంది అని ఈ సంవత్సరం ఏప్రిల్ 9 నుండి 23 వరకు జరుగుతున్న 8వ పోషణ్ పక్వాడలో చిరుధాన్యాల వినియోగం, తల్లి–శిశు ఆరోగ్యం, ముఖ్యంగా గర్భధారణ నుండి బిడ్డకు రెండు సంవత్సరాలు పూర్తి అయ్యే వరకు ఉండే తొలి 1000 రోజుల పోషణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. ప్రతి గర్భిణీకి సరైన పోషకాహారం, వైద్య సేవలు అందేలా గ్రామ పంచాయతీ కట్టుబడి పనిచేస్తుంది” అని “సీమంతం అనేది మన సంస్కృతికి ప్రతీక. గర్భిణీ స్త్రీలకు గౌరవం ఇవ్వడం, వారికి మానసికంగా ఆనందాన్ని కలిగించడం కూడా అంతే ముఖ్యమైనది. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఇంటి వేడుకలా, కనుల పండుగలా నిర్వహించడం ఆనందంగా ఉంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తాం” అని మనోహర్ అన్నారు, అధికారులు మాట్లాడుతూ, సీమంతం ద్వారా గర్భిణీలకు ఆరోగ్య పరిరక్షణతో పాటు సాంప్రదాయ విలువలను గుర్తు చేస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఇలాంటి సామూహిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చుంచు శ్రీనివాసరావు, తహసీల్దార్ బాబ్జి ప్రసాద్, ఆయుష్ వైద్యురాలు డా. శ్రీదేవి, ఐసీడీఎస్ సీడీపీవో కమల ప్రియ, సూపర్వైజర్ విజయలక్ష్మి, సీహెచ్ఓ వీరేందర్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముగిసిన వీకే రామవరం జాతర



**ములకలపల్లి ఏప్రిల్ 24 జనం సాక్షి:**
మండలం లోని వీకే రామవరం గ్రామంలో శ్రీ సమ్మక్క సారలమ్మ మహాలక్ష్మి తల్లుల జాతర మహోత్సవం మంగళవారంతో మొదలై గురువారంతో ముగిసింది. జాతర సక్సెస్ కావటం పట్ల జాతర నిర్వాహకుడు తాటి రవి సంతోషం వ్యక్తం చేశారు. మొదటిరోజు మంగళ తోరణాలతో మొదలైన కార్యక్రమం, రెండవ రోజు జంపన్న వాగులో స్నానాలు ఆచరించడం, మూడోరోజు అమ్మవారు గద్దెలపై రావడం భక్తులు మొక్కలు తెచ్చుకోవడం, వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. మండలంలోని ఎంతోమంది ప్రముఖులు, రాజకీయ నాయకులు, భక్తులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసినందుకు తాటి రవి సంతోషం వ్యక్తం చేశారు.

# కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్‌ని సన్మానించిన మోహన్ హాస్పటల్ యాజమాన్యం



**కల్లూరు ఏప్రిల్ 23(జనంసాక్షి)**
కల్లూరు పట్టణ మెయిన్ సెంటర్ లో ఇటీవల నూతనంగా ప్రారంభించిన మోహన్ హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్. మోహన్ డాక్టర్. సునావత్ గోపి డాక్టర్ రవిచంద్ర చౌదరి తదితరులు కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, ని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతోఘనంగాసత్కరించారు. అదేవిధంగా వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు, యాస నాగమణి శ్రీకాంత్ లను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మోహన్ మాట్లాడుతూ కల్లూరులో నూతనంగా ఏర్పాటు చేసిన తమ హాస్పిటల్ ఆధ్వర్యంలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అతి తక్కువ ఖర్చుతో అందిస్తామని తెలియజేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 23 (జనంసాక్షి):**
పట్టణ కేంద్రంలోని 13వ వార్డులో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు సహకారంతో వార్డ్ కౌన్సిలర్ సూరపల్లి రాధిక రమేశ్ లబ్ధిదారుడు వాలందాస్ సోమయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్, వనం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# మతిస్థిమితం లేని గుర్తు తెలియని వ్యక్తి మృతి



కొండమల్లేపల్లి, ఏప్రిల్ 23 (జనంసాక్షి):
కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని స్థానిక నల్గొండ రోడ్డులో ఉన్న కల్వర్టు కింది భాగంలో మతి స్థిమితం లేని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణ కేంద్రంలో నిత్యం భిక్షాటన చేసే మతి స్థిమితం లేని ఓ గుర్తు తెలియని వ్యక్తి సరైన ఆహారం లేక వేసవిని తాళలేక ఎండ తీవ్రతతో గురువారం మధ్యాహ్న సమయంలో కల్వర్టు కింద మృతి చెంది ఉండొచ్చని తెలిపారు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ అజ్మీరా రమేష్ సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతి చెందిన వ్యక్తి పట్టణంలో భిక్షాటన చేసే వ్యక్తి అని అతనికి సంబంధించిన వివరాలు ఏవీ తెలియ రాలేదని, మృతుడికి సంబంధించిన వివరాలు ఎవరికైనా తెలిసినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరుగుతుందని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి వివరాలు తెలిస్తే సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు కొండమల్లేపల్లి సీఐ 8712670157, ఎస్ఐ 8712670226.

# కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ బ్రోచర్ ఆవిష్కరణ

**కల్లూరు ఏప్రిల్ 23 (జనంసాక్షి)**
కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్లో ప్రవేశాల ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా కళాశాల విద్యార్థులు సాధించిన ఫలితాలకు సంబంధించి ముద్రించిన బ్రోచర్ను మండల తాసిల్దార్ బ్రహ్మేశ్వరరావు ఎంఈఓ పత్తిపాటి నివేదిత ఆవిష్కరించారు
ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వేముల శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల లో అడ్మిషన్ ల సంఖ్య పెంచడానికి సహకరించాలని అన్నారు .ప్రభుత్వ కళాశాలలో తమ పిల్లల చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని తల్లిదండ్రులను కోరారు.
ఈ కార్యక్రమంలో తెలుగు లెక్చరర్ శ్రీనివాస్ రావ్, తెలుగు లెక్చరర్ , సివిక్స్ లెక్చరర్ పుల్లారావు తదితరులు పాల్గొన్నారు .



# గ్రామపంచాయితీ లో పోషణ పక్షం ముగింపు కార్యక్రమం

చింతలపాలెం(జనంసాక్షి)
చింతలపాలెం మండలంలో పోషణ పక్షం ముగింపు కార్యక్రమాలలో భాగంగా చింతలపాలెం గ్రామపంచాయతీలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోషకాహార ప్రాముఖ్యత ను,పోషకాహార లోపం వల్ల తలెత్తే సమస్యల గురించి క్షేత్ర స్థాయిలో నిర్వహించిన కార్యక్రమాలను మండల అధికారుల సమక్షంలో వివరించడం జరిగింది. కొంతమంది చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించా రు. అంగన్వాడీలలో ప్రీ-స్కూల్ విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి,సర్టిఫికెట్ ఇచ్చి వారిని స్కూల్ విద్యకు సన్నద్ధులను చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో రామ చందర్ రావు,తహసీల్దార్ రామకృష్ణ రెడ్డి,ఎంపిఓ భూపాల్ రెడ్డి, చింతలపాలెం సర్పంచ్ రామకోటి రెడ్డి,ఐసీడీఎస్ సూపర్వైజర్లు సరిత,వీణ మరియు అంగన్వాడీ టీచర్స్ ,ఎయన్ఎంలు,ఆశ వర్కర్లు పాల్గొనడం జరిగింది.





# ధాన్యం కొనుగోల్లు లేక వెలవెల పోతున్న కొనుగోలు కేంద్రాలు

● కల్లూరు లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య,

● తక్షణమే ధాన్యం కాంటాలు ప్రారంభించాలి :మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య





**కల్లూరు ఏప్రిల్ 23(జనంసాక్షి):** యాసంగి సీజన్లో రైతులు పండించిన ధాన్యం రవాణాకు సంబంధించి మిల్లుల కేటాయింపు లపై స్పష్టత లేకపోవడంతో ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో పంటల కొనుగోలు లేక వెలవెల పోతున్నాయని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. గురువారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పుల్లయ్య బంజర రహదారి ప్రాంతంలో గల శివాలయం ఆవరణ లో ఐకెపి, సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రైతులతో కలిసి ఆయన సందర్శిం చారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొనుగోలు కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన ధర్నా శిబిరంలో పాల్గొని ప్రసంగించారు. రాజకీయాల కోసం, ప్రభుత్వాన్ని బధలాం చేయడం కోసం తాము ఆందోళన చేపట్టడం లేదని అన్నారు. రైతుల సంక్షేమం కోసం గిట్టుబాటు ధర అందిం చేందుకు కొనుగోలు కేంద్రాల ద్వారా సకాలం లో పంటలు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లావ్యాప్తంగా 308 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 20 రోజులు గడుస్తున్న నేటికీ కొనుగోలు చేపట్టకపోవడం వలన రైతులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు 70% పైగా పచ్చిధాన్యాన్ని ప్రవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకున్నారని తెలిపారు. మిల్లర్లు 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం నిల్వలు తమ వద్ద ఉన్నాయని ప్రస్తుతం ధాన్యం కొనుగోలు చేయటం లేదని తెలుపుతున్నారని అన్నారు. పేరుకే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. తప్ప ఎక్కడ ధాన్యం కొనుగోలు చే పట్టడం లేదని విమర్శించారు. ప్రస్తుతం వ్యవసా యరంగం సంక్షోభంలో ఉందని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం ధాన్యం, మొక్కజొన్న కొనుగోల్లు వేగవంతం చేసి రైతులకు గిట్టుబాటు ధర అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసిలు కట్టా అజయ్ కుమార్, మేకల కృష్ణ, సొసైటీ మాజీ చైర్మన్లు బోబోలు లక్ష్మణరావు, పెద్ద బోయిన మల్లేశ్వరరావు, కాటమనేని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ లు గంగవరపు శ్రీనివాసరావు, రావి సూర్యనారాయణ,కల్లూరు మున్సిపల్ కౌన్సిలర్లు పెడకంటి రామకృష్ణ లక్కినేని రఘు, ఎండి ఇస్మాయిల్, కనపర్తి శ్యామల రాజ్ కుమార్, నాయకులు రైతు సోదరులు, బొల్లం వెంకటేశ్వరరావు,దార్ల నరసింహారావు, ఎనుముల శివ, సయ్యద్ ఇంతియాజ్, షేక్ కమ్లి, పెద్ద బోయిన నారాయణరావు, అబ్బూరి శ్రీనివాసరావు, గుండ్ల వీరస్వామి, షేక్ జానీ మియా, భానోత్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికుల ను నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వానికి సకల జనుల సెగ తప్పదు

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం

**మధిర ఏప్రిల్ 23 (జనంసాక్షి) :**
ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని పలు ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి ఆర్టీసీ కార్మికులు సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సకల జనుల సెగ తప్పదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దొండ పాటి రమేష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవికుమార్ యగంళ ఆనందరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు గురువారం మధిర ఆర్టీసీ డిపో వద్ద జరిగిన ఆర్టీసీ కార్మికుల సమ్మెకు వారు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చూపిద్దని రెండు సంవత్సరాల నుంచి ఆర్టీసీ కార్మికులు ఎదురు చూస్తున్న పరిష్కారం చూపుకోవటంతో కార్మికులు ఆందోళన బాటకు దారి తీసింది వారు పేర్కొన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే సకల ఉద్యోగులు మరో సకల జనుల సమ్మెకు సిద్ధమవుతారని వారు ప్రభుత్వానికి గుర్తు చేశారు. తక్షణమే ఆర్టీసీ కార్మికులతో చర్చించి ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరిం చాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రభుత్వంపై ప్రజల ఉద్యోగుల నమ్మకం తగ్గిందని వారు గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల పట్ల అనుసరించిన తీరు ఆ ప్రభుత్వానికి ఏం జరిగిందో గుర్తుంచు కోవాలని వారు తెలిపారు. ఆర్టీసీ కార్మికులు లేకుండా ఆర్టీసీ నడిపించే ప్రయత్నం సరి అయింది కాదని వారు పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించి ఆర్టీసీ సౌకర్యం ప్రజలకు అందించాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రభుత్వం మీద ఆశలు పెట్టుకొని ఇప్పటికే అనేక రంగాల ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన బాటకు సమాయుత్వం అవుతున్నారని వారు అన్నారు.

# తుంగతుర్తి మైనారిటీ గురుకులంలో ఘనంగా మైనారిటీ సంక్షేమ వారోత్సవాలు

తుంగతుర్తి ఏప్రిల్ 23 (జనంసాక్షి)
ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో మైనారిటీ విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించడం విద్యార్థుల అధ్యాపకుల కృషి ఫలితమేనని మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉమా రెడ్డి అన్నారు, గురువారం మండల కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించిన మైనారిటీ సంక్షేమ వారోత్సవాలలో పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల సిబ్బంది సన్మానించారు, వారోత్సవాల్లో భాగంగా కళాశాలలో ఉన్న మరుగుదొడ్లు, నాన్నకు గదులను, వంట గదులను తనిఖీ చేసి పరిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించారు, అనంతరం విద్యార్థుల లో ఉన్న ప్రతిభను గుర్తించేందుకు క్విజ్, వకృత్వ,



వ్యాసరచన, పోటీలతోపాటు సంస్కృతి ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించారు, ఈ మేరకు విద్యార్థుల తల్లిదండ్రుల తో సమావేశం నిర్వహించి పాఠశాల యొక్క అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధి పట్ల చేస్తున్న కృషిని వివరించారు, వచ్చే విద్యా సంవత్సరంలో మైనారిటీ విద్యార్థులు అడ్మిషన్లు పొందే విధంగా విద్యార్థులు మరియు తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

# వేసవి సెలవుల్లో విద్యార్థులు తగు జాగ్రత్తలు పాటించాలి

**తుర్కపల్లి ,ఏప్రిల్ 23 (జనంసాక్షి)**



వేసవి సెలవుల్లో విద్యార్థులు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సర్పంచ్ సోమల్ల వెంకటేశం అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల ,ఉపాధ్యాయుల సమావేశ నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రగతి పత్రాలను అందజేశారు .అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వడదెబ్బ తగలకుండా ఉండాలంటే వేసవిలో మజ్జిగ, నిమ్మరసం ఎక్కువగా తీసుకోవాలని అన్నారు. అన్ని సౌకర్యాలు ఉన్నందున పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలను చేర్పించాలని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అన్నారు. విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు వివిధ సహా పాఠ్య కార్యక్రమాల్లో సాధించిన ప్రగతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సోమల కల్పన, ఉపాధ్యాయులు దేస శ్రీనివాసాచారి, పెద్ది బిక్షమయ్య, పలుగుల సతీశ్ కుమార్, దూదిపాల జ్యోతి, ముసుకుల సుజాత, చింతలపూడి విశ్వేశ్వర రావు, బీరెల్లి హరిత, బండి మధుకర్, రాజమైన అంబాజీ, అదరాసుపల్లి వెంకటలక్ష్మి,మల్లం చంద్రమౌళి, భూక్యా గోవింద్, నారి అనూష పాల్గొన్నారు.

# అమ్మ సన్నిధిలో రేవంత్ రెడ్డి ,బట్టి విక్రమార్క లకు పాలాభిషేకం

మధిర, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని అధికారికంగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్తాకి మరి దీనికి సహకరించిన మీా అందరికీ కూడా కృతజ్ఞతలు తెలిపారు.గురువారం మధిర పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ..... ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని అధికారంగా ప్రకటించడం చాలా సంతోషదాయకమని అన్నారు. మునుముందు ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థికంగా వెలగబడిన ప్రతి ఒక్కరికి సహాయాలు చూడాలని నాయకులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు.శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం అర్చకులు శ్రీనివాసులు శేషాచార్యులు, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం అధ్యక్షులు పల్ల పోతు ప్రసాదరావు,మధిర పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వంగవీటి రాజశేఖర్, మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారు గుండ్ల నరసింహమూర్తి, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు దేవిశెట్టి రంగారావు, ఆర్యవైశ్య నాయకులు పుల్ల ఖండం సత్యనారాయణమూర్తి, కాజా చక్రధరరావు, చలువాది కృష్ణమూర్తి ఆర్టీసీ రిటైర్డ్, నేరెళ్ల శ్రీనివాసరావు, చెడే రామకోటేశ్వరరావు, వేముల నవీన్ కుమార్, వేముల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన చారుగుళ్ల, జిల్లా వాసవి క్లబ్స్ శ్రేణులు

**భద్రాచలం ఏప్రిల్ 23 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి డిస్ట్రిక్ట్ వి 106 ఎ గవర్నర్ చారుగుళ్ల శ్రీనివాస్, జిల్లా వాసవి క్లబ్స్ శ్రేణులు శ్రీ వాసవి మాత జయంతిని ప్రతి ఏటా రాష్ట్ర పండుగ గా అధికారికంగా నిర్వహించాలని జీవో జారీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలియ జేశారు. తెలంగాణ ప్రభుత్వం శ్రీ వాసవీ మాత జయంతి (వైశాఖ శుక్ల పక్ష దశమి)ని ప్రతి ఏటా “రాష్ట్ర పండుగ” గా అధికారికంగా నిర్వహించాలని నిర్ణయిస్తూ (జీవో నెంబర్ 67) జీవో విడుదల చేయడం పట్ల వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి 106 ఎ గవర్నర్, భద్రాద్రి జిల్లా ఆర్యవైశ్య మహాసభ తాజా మాజీ అధ్యక్షులు చారుగుళ్ల శ్రీనివాస్, క్యాబినెట్ సెక్రటరీ అడ్మినిస్ట్రేషన్ చింతల వినోద్ కుమార్, క్యాబినెట్ సెక్రటరీ సర్వీసెస్ రేపాక రాజ మనోహర్, క్యాబినెట్ ట్రెజరర్ ఉడతా నగేష్ కుమార్, వైస్ గవర్నర్ కొత్తా రమేష్ , వైస్ గవర్నర్ వేముల రామ్మోహన్ రావు మరియు జిల్లా వాసవియన్లు హర్షం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యుల చిరకాల కోరికను మన్నించి, సమాజానికి దిశానిర్దేశం చేసిన వాసవీ మాతను గౌరవించిన ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి వారి మంత్రి వర్గం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింస, ధర్మం, త్యాగానికి ప్రతి రూపమైన వాసవీ కన్యకా పర మేశ్వరీ అమ్మవారి జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం ఆర్యవైశ్యులకు దక్కిన గొప్ప గౌరవమని, ఆర్యవైశ్యుల మనోభావాలను గుర్తించి, సముచిత గౌరవం కల్పించిన సీఎం ఆర్యవైశ్యుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఈ నిర్ణయం ద్వారా ప్రభుత్వం అన్ని వర్గాల సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తోందని నిరూపితమైంది. జిల్లా



వ్యాప్తంగా వేడుకలు ఈ ఏడాది ఏప్రిల్ 26న రానున్న వాసవీ జయంతిని జిల్లా యంత్రాంగం సహకారంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆర్యవైశ్య సంఘాలు సిద్ధమవుతున్నాయన్నారు. సమాజం పట్ల బాధ్యతతో ఉంటూ, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములవుతున్న ఆర్యవైశ్యులకు ఈ నిర్ణయం మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని, తక్షణమే ఉత్తర్వులు జారీ చేసి ఈ చారిత్రాత్మక నిర్ణయం పట్ల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సంబంధిత అధికారులకు కూడా ధన్యవాదాలు తెలిపారు. అమ్మవారి జయంతి కార్యక్రమం ను ప్రతి జిల్లా లో విజయవంతం గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ల ను ఈ సందర్భంగా కోరారు.

# వడదెబ్బతో వ్యవసాయ కూలి మృతి

**చంద్రుగొండ, ఏప్రిల్ 23 (జనంసాక్షి):**



ఇంటి ఇంటి పనులు చేసిన అనంతరం వడదెబ్బకు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన చంద్రుగొండ మండలంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి వివరాలు కుటుంబ సభ్యులు గ్రామస్తుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. చంద్రుగొండ మండలం గానుగుపాడు గ్రామానికి చెందిన పనితి వెంకటేశ్వర్లు (58) తన ఇంటి చుట్టూ కంచ కట్టే పని చేసి మండుతున్న ఎండలకు వడదెబ్బకు గురైనాడు. రాత్రిపూట విరోచనాలు వాంతులు అవడంతో 108 కి సమాచారం కుటుంబ సభ్యులు ఇవ్వడంతో చంద్రుగొండ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స చేశారు. మెరుగైన వైద్యం నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు పనితి వెంకటేశ్వర్లు మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య గౌరమ్మ కుమారుడు నాగార్జున ఉన్నారు. కుమారుడు జూలూరుపాడు ఎస్సీ బాయ్స్ హాస్టల్ లో 9వ తరగతి చదువుతున్నాడు. వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటున్నా ఈ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాల ఆదుకోవాలని గ్రామస్తులు కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గా పవన్ కుమార్

**టేకులపల్లి, ఏప్రిల్ 23 (జనంసాక్షి):**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గా ఎం పవన్ కుమార్ గురువారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ అధ్యాపకులకు ప్రిన్సిపాల్ గా పదోన్నతులు కల్పించిన క్రమంలో, అందులో భాగంగా పదోన్నతి పై ప్రిన్సిపల్ గా నియమితులయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల శాంతినగర్ ఖమ్మం జిల్లా నందు అధ్యాపకులుగా 2008 బ్యాచ్ కి చెందిన ఎం పవన్ కుమార్ గణిత శాస్త్ర అధ్యాపకులకు ప్రిన్సిపాల్ గా పదోన్నతి లభించినది. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్ పవన్ కుమార్ కి కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. స్వాగతం పలికిన ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు బసవమ్మ,ముంతాజ్ అలీ, యాకూబ్, వరలక్ష్మి, ప్రమోద్ కుమార్, నాగేశ్వరరావు, అధ్యాపకేతర సిబ్బంది గిరి ప్రసాద్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ నృసింహ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న దయానంద్

**పెనుబల్లి ఏప్రిల్ 23 (జనంసాక్షి):**

పెనుబల్లి మండలం రంగారావు బంజర్ గ్రామంలో గురువారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ శ్రీ దత్తాత్రేయ, శ్రీ నృసింహ ఆంజనేయ స్వామి యంత్ర సహిత విగ్రహం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమంలోపాల్గొని భక్తులకు ఏర్పాటుచేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, సీనియర్ నాయకులు సోమరాజు సీతారామారావు, కిసర శ్రీనివాస్ రెడ్డి, కరీముల్లా, చీకటి రామారావు, మిట్టపల్లి కిరణ్, శ్రీను, ఈడాకమలాకర్, వెంకట్ రెడ్డి, పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# నర్సరీ నీరు వీధిపాలు



**ములకలపల్లి: ఏప్రిల్ 23 జనంసాక్షి:**

సాధారణంగా వర్షాకాలంలో వీధులు జలమయం అవుతాయి, కానీ ఇక్కడ ఎండాకాలంలో సైతం వీధి బురద మయంగా మారిందని సిపిఎం సీనియర్ నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు ఆరోపిస్తున్నారు. బుధవారం మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో నర్సరీ,ఇండ్ల లో నీరు వృదాగా వీధిలోకి చెరి మురికి మాయంగా మారి ప్రజలు,పిల్లలు రహదారిపై నడిచే పరిస్థితి లేదని తెలిపారు. పంచాయితీ కార్యదర్శికి అనేక మార్లు తెలియ చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆరోపించారు. వీధిలో మురుగు నీరు నిలువ ఉండడంతో ప్రజలు అనారోగ్య పరిస్థితులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సున్నం చిరంజీవి, అన్నపూర్ణ, గడ్డం జ్యోతి బాస్, వగ్గేల కన్నయ్య,లచ్చిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో పిల్లల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి :చింతల నర్సయ్య

**మోత్కూరు ఏప్రిల్ 23 జనంసాక్షి:**



నేటి నుండి వేసవి సెలవులు ప్రారంభమైన నేపథ్యంలో పిల్లలను తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మోత్కూర్ మండల అధ్యక్షులు చింతల నర్సయ్య సూచించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వేసవి కాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో పిల్లలు బయట ఎక్కువసేపు గడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లకుండా చూడాలని, తాగునీరు, పండ్లరసాలు, శీతల పానీయాలు వంటి వాటిని ఎక్కువగా తీసుకునేలా చూడాలని సూచించారు.అలాగే ఈత కొలనులు, చెరువులు, బావుల దగ్గర పిల్లలు ఆడుకునేటప్పుడు పెద్దల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. విద్యుత్ పరికరాలు, రహదారుల వద్ద పిల్లలు ఆడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.సెలవులను సద్వినియోగం చేసుకునేలా పిల్లలకు పఠనం, క్రీడలు, సృజనాత్మక కార్యకలాపాలపై దృష్టి పెట్టేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఆయన సూచించారు. పిల్లల భద్రతతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత అని చింతల నర్సయ్య తెలిపారు.ఈ వేసవి సెలవుల్లో పిల్లలు సురక్షితంగా, ఆరోగ్యంగా ఉండేలా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

# లంక పల్లి లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ దయానంద

**పెనుబల్లి ఏప్రిల్ 23 (జనంసాక్షి)**



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ గురువారం పెనుబల్లి మండలంలంకపల్లి గ్రామ పంచాయతీ కాలనీ లో పుచ్చాకాయల కృష్ణవేణి, నాగరాజు దంపతుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరంలంకపల్లి గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించారు.ఈ కార్యక్రమం లో లంకపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ మాచినేని రాజా, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, కరీముల్లా, చీకటి రామారావు, శ్రీను, ఈడ కమలాకర్, వెంకట్ రెడ్డి పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# కన్నవారి పాదాలకు నీరాజనం

- క్రమశిక్షణే ప్రగతికి సోపానం
- ఎస్సీ బాలుర వసతిగృహంలో మిన్నంటిన సంక్షేమ వారోత్సవాలు









**ఖమ్మం, (జనంసాక్షి) :**
అమ్మ స్పర్శలో అమృతాన్ని.. నాన్న అడుగుల్లో మార్గదర్శకాన్ని వెతుక్కుంటూ ఆ విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. అక్షరజ్ఞానంతో పాటు సంస్కారాన్ని నేర్పిస్తున్న ఆ వసతిగృహం.. అపురూప వేడుకకు వేదికైంది. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సంక్షేమ వారోత్సవాలు' నాలుగో రోజు ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతిగృహం(బి)లో గురువారం వైభవంగా జరిగాయి.

**- కళ్ళకు కట్టిన 'పాదపూజ'.. తడిసిన కనురెప్పలు**

భారతీయ సంస్కృతిలో తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలని చాటుతూ విద్యార్థులు తమ మాతృమూర్తులకు నిర్వహించిన పాదపూజ కార్యక్రమం అందరినీ కదిలించింది. పళ్లెంలో తల్లిదండ్రుల పాదాలను ఉంచి, పవిత్ర జలంతో కడిగి, పుష్పాలతో అర్చించి వారు ఆశీస్సులు తీసుకుంటుంటే.. ఆ దృశ్యం చూసి కన్నవారు ఆనందబాష్పాలు రాల్చారు. విద్యార్థుల్లో వినయం, కృతజ్ఞతా భావాన్ని పెంపొందించేలా సాగిన ఈ ఘట్టం వారోత్సవాలకే హైలైట్‌గా నిలిచింది.

**- ప్రతిభకు పట్టాభిషేకం**

వసతిగృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ఘన సన్మానం జరిగింది. వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, వక్తృత్వం, క్రీడల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రత్యేకంగా ఎంపిక చేసిన ముగ్గురు ఉత్తమ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను శాలువాలతో సత్కరించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ గౌరవం చూసి రేపు మేమూ ఇలాగే కష్టపడి చదువుతాం అంటూ తోటి విద్యార్థులు ఉత్సాహంగా ప్రతిజ్ఞ చేశారు.

**- సమానత్వపు విందు.. సహపంక్తి భోజనం**

కులమతాలకతీతంగా, ఒకే కుటుంబం అనే భావనను చాటుతూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, హాస్టల్ సిబ్బంది కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. సమానత్వానికి ప్రతీకగా నిలిచిన ఈ దృశ్యం సామాజిక స్ఫృహను కలిగించింది.

**- ప్రభుత్వ లక్ష్యం సఫలం కావాలి**

ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమాధికారి కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, విద్యా వసతులు, ఇతర సంక్షేమ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తమ పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జిల్లా యంత్రాంగానికి, ప్రభుత్వానికి తల్లిదండ్రులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది నరేష్, వెంకన్న, శంకర్, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస రామానుజన్ టాలెంట్ టెస్ట్ లో త్రివేణి విద్యార్థుల విజయ దుందుభి



**ఖమ్మం, (జనంసాక్షి):**
ఖమ్మం పట్టణంలోని త్రివేణి పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థినీ విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ ఆర్ ఎఫ్ టాలెంట్ టెస్ట్ లో జిల్లా స్థాయిలో పలు ర్యాంకులను సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ తెలియజేశారు. ర్యాంకు సాధించిన వారిలో పదవ తరగతికి చెందిన దేవి వెంకట సాయి, 9వ తరగతి చెందిన అఖిల్, ఎనిమిదవ తరగతికి చెందిన లావణ్య శ్రీ, ఏడవ తరగతికి చెందిన కృష్ణ తేజ, ఐదో తరగతి చెందిన నందన్ మూడో తరగతి చెందిన కనిష్క, షోహత లను పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు ఇలాంటి టాలెంట్ టెస్టులలో ఎప్పుడు ముందుంటారని , మా విద్యార్థులు ర్యాంకర్లే కాదు సుగుణాల బ్యాంకర్లు అని కొనియాడారు. ర్యాంకులు సాధించిన విద్యార్థి విద్యార్థులను ఈనెల 29వ తారీకున, మాదాపూర్ హైదరాబాద్ లో శిల్ప కళావేదిక నందు సన్మానించనున్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభ పట్ల హర్షాతిరేకాలను వ్యక్తం చేస్తూ, ఈ ర్యాంకుల సాధనకు కృషిచేసిన అధ్యాపక బృందాన్ని, మరియూ యాజమాన్యాన్ని కొనియాడారు. ఇట్టి సమావేశంలో సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపాల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్,అధ్యాపక బృందం, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వేసవి వేళ రామ సహాయం

- 44 గ్రామాల్లో తాగునీటి కష్టాలకు ఎంపీ రఘురాం రెడ్డి చెక్
- రూ.35 లక్షల నిధులతో ప్రజల దాహార్తి తీర్చేందుకు చర్యలు
- వారం రోజుల్లోనే పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు



**తిరుమలాయపాలెంఏప్రిల్ 22(జనంసాక్షి )**
వేసవిలో భానుడు భగ భగ లాడుతుండటంతో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ. 35 లక్షలు మంజూరు చేస్తూ తక్షణ చర్యలకు శ్రీకారం చుట్టారు.

**దప్పిక తీర్చే 'ఎంపీ లాడ్స్':**

జిల్లాలోని సత్తుపల్లి, మధిర, వైరా, పాలేరు నియోజకవర్గాలోని 44 గ్రామాల్లో రూ. 35,20,000 నిధులతో కొత్తగా చేతి పంపులను ఏర్పాటు చేయించనున్నారు. ముఖ్యంగా శివారు ప్రాంతాలు, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో నీటి సమస్య పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయగా.. ఇప్పటికే కొన్ని ప్రారంభమయ్యాయి. దీనివల్ల వృద్ధులు, మహిళలకు దూర ప్రాంతాల నుంచి నీళ్లు తెచ్చుకునే కష్టాలు తప్పనున్నాయి.

**వారం రోజుల్లోనే పనులు పూర్తి కావాలి..**

నిధుల అనుమతులు మంజూరైన నేపథ్యంలో పనులను పట్టాలెక్కించాలని ఎంపీ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. తాగునీటి సమస్య తీవ్రతను గుర్తించి తక్షణమే నిధులు కేటాయించినందుకు స్థానిక సర్పంచ్ లు, ప్రజలు ఎంపీ రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్టీసీ కార్మికుల న్యాయపోరాటానికి బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

### ఖమ్మం డిపో ఎదుట ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సంఘీభావం



**ఖమ్మం, ఏప్రిల్ 23, (జనంసాక్షి) :**
రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గురువారం ఖమ్మం ఆర్టీసీ డిపో ఎదుట నిర్వహించిన ధర్నాలో పాల్గొని కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం అనుచితం అని విమర్శించారు. కార్మికులు చేస్తున్న డిమాండ్లు పూర్తిగా న్యాయసమ్మతమైనవని పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఆర్టీసీని పూర్తిగా ప్రభుత్వంలో విలీనం చేయాలని, పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ (ఖఖీఅ) బకాయిలను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. చర్చల పేరుతో కాలయాపన చేయకుండా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వానికి హితవు పలికారు. కార్మికుల హక్కులను కాపాడే విషయంలో బిఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేస్తూ, సమ్మె కారణంగా సామాన్య ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, నాయకులు ఉప్పల వెంకటరమణ, జిల్లా మైనారిటీ అధ్యక్షులు తాజుద్దీన్, మహమ్మద్ రఫ, చామకూరి రాజు, లింగనబోయిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### సుద్దవాగు తండాలో బొడ్రాయి పండుగ



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 23, (జనంసాక్షి) :**
మండలంలోని సుద్దవాగు తండాలో బొడ్రాయి పునఃప్రతిష్ఠ మహోత్సవాలు గురువారం కన్నుల పండువగా జరిగాయి. ఈ వేడుకలకు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు భాషబోయిన వీరన్న హాజరై, గ్రామ దేవతను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఇస్లావత్ తండా గ్రామ పార్టీ శాఖ అధ్యక్షుడు ఇస్లావత్ సక్రాం కుమార్తె నిశ్చితార్థ వేడుకకు వీరన్న హాజరయ్యారు. నూతన వధూవరులకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్ చావా వేణుగోపాల్ కృష్ణ, గోల్ తండా ఉపసర్పంచ్ షేక్ చందు, మాజీ సర్పంచ్ ధారావత్ శ్రీనివాస్, నాయకులు వీరన్న, బద్రు నాయక్, రాంబాబు, ఎల్లయ్య, రమేష్, రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువులలో రాణించాలి

○న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ ○పుస్తకమే గొప్ప ఆయుధం న్యాయమూర్తుల సమక్షంలో విద్యార్థులకు పుస్తకాల అందజేత○చదువుతోనే సమాజ వికాసం విద్యార్థులకు భరోసానిచ్చిన న్యాయ సేవా సంస్థ○అభివృద్ధికి అక్షరమే బాట పుస్తకాలు పంపిణీ చేసిన న్యాయమూర్తులు ○న్యాయ సహాయమే కాదు.. విద్యా సాయమూ మా బాధ్యతే○మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె అనిత





**చందంపేట ఏప్రిల్ 23(జనంసాక్షి):** దేవరకొండ మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో చందంపేట మండలం పోలేపల్లి గ్రామంలో యుపిఎస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చిన్నారు లందరికీ నోటుబుక్స్ కిట్ తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ గారి సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జ్, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీమతి కె అనిత గారు పాల్గొని చిన్నారు లందరికీ నోట్ బుక్స్ కిట్స్ అందజేసి, నేటి బాలలే రేపటి పౌరులు చిన్నారులందరు బాగా చదువుకొని రాబోవు రోజుల్లో చదువుకున్న స్కూలుకు, గ్రామానికి, ఈ దేశానికి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గాజుల ఆంజనేయులు, ఏజిపి నెమ్మికంటి రమాశంకర్, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శిలు సన్నాయిల ఉమామహేశ్వర్, వనం జగదీశ్వర్, సభావాత్ శ్రీకాంత్, జున్ను ఇద్దయ్య, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ మరియు పాఠశాల ప్రధానో పాధ్యాయులు మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.



## వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలి

**దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు**

**తుర్కపల్లి ,ఏప్రిల్ 23 (జనంసాక్షి)** దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి ,చిన్న లక్ష్మాపురం, వెంకటాపురం ,దత్తాయి పల్లి, ఇబ్రహీంపూర్ ,గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని అమ్మి మంచి ధరను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవికుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, సర్పంచులు దొమ్మాట అనురాధ బాబు, శివరాత్రి లావణ్య జహంగీర్ ,కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, కర్రె మాధవి కరుణాకర్ గౌడ్, జేరుపోతుల కరుణాకర్ ,మన్నెపు రజిత తిరుపతి రెడ్డి, ఏపిఎం రమణ ,ఉప సర్పంచులు ,వార్డు సభ్యులు, సీసీలు, రైతులు పాల్గొన్నారు.

### భానుడి ప్రతాపం పై ప్రజలకు అవగాహన కల్పించాలి

**ఎంపీడీవో సునీత**



**నూతనకల్ ఏప్రిల్ 23 (జనంసాక్షి)** భానుడి ప్రతాపం పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో సునీత, ఆశ కార్యకర్తలను కోరారు ఓఆర్ఎస్ ప్యాకెట్లను మండల వ్యాప్తంగా అన్ని కార్యాలయాలు ఉపాధి హామీ పనుల కూలీలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అందుబాటులో ఉంచాలని వారు ఆదేశించారు మండల పరిషత్ కార్యాలయంలో ఆశ కార్యకర్తల నుండి ఎంపీడీవో సునీత ఓఆర్ఎస్ ప్యాకెట్లు తీసుకుంటూ కార్యాలయ సిబ్బందికి పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు భానుడి ప్రతాపానికి డిహైడ్రేట్ కాకుండా ఈ ఓఆర్ఎస్ కాపాడుతుందని ఆమె తెలిపారు మధ్యాహ్నం సమయంలో ఎండలో తిరగవద్దని తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ శశికళ, పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### పేద ఆర్యవైశ్యలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**కాపర్తి మణికంఠ కుమార్ శెట్టి**



**మునగాల, ఏప్రిల్ 23(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయింపులు జరపాలని మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన కాపర్తి మణికంఠ కుమార్ శెట్టి కోరారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, పేద ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ కేటాయింపులు చేసిన రోజే తెలంగాణ రాష్ట్ర పండుగ సంబురాలు జరుపుకోవాలన్నారు. సచివాలయం దగ్గర గత ప్రభుత్వం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఏర్పాటు చేసిన బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల వేయని ప్రభుత్వం, ఇప్పుడు వాసవిమాత జయంతిని రాష్ట్ర పండుగగా జీవో ఇస్తే ప్రజలు నమ్మే పరిస్థితి లేరన్నారు. ప్రజలు, ఆర్యవైశ్య పెద్దలు అర్థం చేసుకొని పేద ఆర్యవైశ్యలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసే వరకు సహకరించాలని కోరారు.

## వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఎన్నిక



**మునగాల, ఏప్రిల్ 23 (జనంసాక్షి):** మండల వ్యవసాయ కార్మిక సంఘం మూడో మహాసభలు బుధవారం ఆ సంఘం మండల కార్యదర్శి ఆరె రామకృష్ణారెడ్డి అధ్యక్షతన మండల కేంద్రంలో జరిగిన మండల వ్యవసాయ కార్మిక సంఘం మూడు మహాసభలలో నూతన మండల వ్యవసాయ కార్మిక సంఘంను ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా బచ్చలకూర రామదాసు జానయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ, రాబోవు రోజులలో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన విస్తృతంగా పోరాటాలు చేస్తామని వారికి అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు, కిన్నెర వెంకన్న, కొక్కిరేణి మాజీ సర్పంచ్ వెంకన్న, కొలిశెట్టి యాదగిరి, తుమ్మ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకునే బాధ్యత గ్రామస్థులదే

**కొర్ర రాంసింగ్ నాయక్ సర్పంచ్, మైనంపల్లి**

**దేవరకొండ,ఏప్రిల్ 23 (జనంసాక్షి)** గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకునే బాధ్యత గ్రామస్థులపైన ఉందని మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని మైనంపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు పొగ్రెస్ కార్డులను అందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుడు జగదీష్. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అంజమ్మ. అంగన్వాడీ టీచర్ కమలమ్మ. గ్రామస్తులు పాల్గొన్నారు.



### దేవరకొండ మున్సిపల్ కో-ఆప్షన్ పదవులకు 38 దరఖాస్తులు

దేవరకొండ మున్సిపాలిటీ కో-ఆప్షన్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ బుధవారం ముగిసింది. సమయం ముగిసే వరకు 38 నామినేషన్లు స్వీకరించినట్లు కమిషనర్ పూర్ణచందర్ రావు తెలిపారు. ఈ నామినేషన్ల స్క్రూటిని ప్రక్రియ ఈ నెల 24 వరకు జరుగుతుందని వెల్లడించారు.

జనంసాక్షి , దేవరకొండ

## మండే ఎండల్లో రైతన్నకు అమృతధార

### పిఎన్ఆర్ హెల్పింగ్ హాండ్స్ మహత్తర సేవ

యరగండ్లపల్లి ఐకేపీ సెంటర్ వద్ద చలివేంద్రం ఏర్పాటు - రైతుల గుండెల్లో నిలిచిన దాతృత్వం
మాటల్లో కాదు చేతల్లో చూపిస్తున్న మానవత్వం అంటూ అన్నదాతల నీరాజనం
పులిమామిడి అరుణమ్మ చొరవకు, పిఎన్ఆర్ హెల్పింగ్ హాండ్స్ కి జేజేలు పలికిన రైతులు




**మర్రిగూడ, ఏప్రిల్ 23,(జనంసాక్షి)** సమాజ సేవకు మారుపేరుగా నిలుస్తున్న పిఎన్ఆర్ హెల్పింగ్ హాండ్స్, ఈ వేసవిలో మరోసారి తన మానవత్వాన్ని చాటుకుంది. మండే ఎండల్లో వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద గంటల తరబడి పడిగాపులు కాస్తూ, దాహంతో అలమటిస్తున్న రైతన్నల కష్టాన్ని కళ్లారా చూసి చలించిపోయిన పిఎన్ఆర్ యువసేన, తక్షణమే చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి అందరి మన్ననలు పొందింది. మర్రిగూడ మండలం యరగండ్లపల్లి ఐకేపీ సెంటర్, రైతువేదిక వద్ద మహిళా సంఘ బంధం అధ్యక్షురాలు పులిమామిడి అరుణమ్మ గారి నిస్వార్థ చొరవతో ఈ చలివేంద్రం రూపుదిద్దుకుంది. “రైతు కన్నీరు తుడవడం మన బాధ్యత” అనే గొప్ప ఆలోచనతో, ఆమె ముందడుగు వేయడంతో పిఎన్ఆర్ యువసేన పూర్తి సహకారం అందించింది. ఈ చలివేంద్రం కేవలం ఒక గ్రామానికే కాకుండా యరగండ్లపల్లి, అజ్జిలాపురం, తిరగండ్లపల్లి, తమ్మడపల్లి, రైతులందరికీ ఉపయోగపడుతోంది. ధాన్యాన్ని ఎండబెట్టుకుని, కళ్లల్లో చెమటతో అలిసిపోయిన రైతులు ఈ చలివేంద్రంలో చల్లటి మంచినీళ్లు తాగుతూ సేద తీరుతున్నారు. “ఈ ఎండల్లో ఇది మాకు వరప్రసాదం కంటే ఎక్కువ. రైతులంటే వీళ్లకు ఎంత ప్రేమో అర్థమవుతోంది” అని రైతులు భావోద్వేగంతో చెప్పారు. ఎప్పుడు ఏ ఆపద వచ్చినా, ఎవరికి కష్టం వచ్చినా ముందుండి ఆదుకునే పిఎన్ఆర్ హెల్పింగ్ హాండ్స్ ఈసారి రైతుల దాహార్తిని తీర్చింది. కేవలం మాటలతో కాకుండా, చేతలతో సేవ చేసి చూపిస్తున్న పిఎన్ఆర్ యువసేన నిజంగా అభినందనీయం. రైతుల అవసరాన్ని గుర్తించిన వెంటనే స్పందించి, 24 గంటల్లోనే చలివేంద్రం ఏర్పాటు చేయడం వారి చిత్తశుద్ధికి నిదర్శనం. ఈ మహత్తర కార్యక్రమాన్ని మర్రిగూడ మండల అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్, పులిమామిడి అరుణమ్మ, బొజ్జ రమ్య, వివోఏ లు, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, మాజీ ప్రజాప్రతినిధులు, వందలాది రైతుల సమక్షంలో ప్రారంభించారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు ధర్మ సమాజ్ పార్టీ సంపూర్ణ మద్దతు

## హుజూర్నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ అవిరెండ్ల నాగేంద్రబాబు



**నేరేడుచర్ల (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మెకు ధర్మసమాజ్ పార్టీ పూర్తిగా మద్దతు తెలియజేస్తుంది. కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ధర్మసమాజ్ పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ అవిరెండ్ల నాగేంద్రబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వాలు మారిన పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు కార్మికుల ఉద్యోగ భద్రత, శ్రమకు తగిన వేతనాలు, రిటైర్ మెంట్ తర్వాత లభించాల్సిన సౌకర్యాలు, అదేవిధంగా ఆర్టీసీ కార్పొరేషన్ ని ప్రభుత్వంలో విలీనం చేయాలని అందులో పని చేస్తున్న వారందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.ఆర్టీసీ కార్మికులు చేస్తున్న డిమాండ్లు న్యాయపరమైనవి ధర్మబద్ధమైనవి ఇవేమీ గొంతెమ్మ కోరికలు కావని అన్నారు. ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం ప్రజలకు నిరంతరం సేవ చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు ఉన్నటువంటి ఇబ్బందులను సమస్యలను ఎందుకు పరిష్కరించలేకపోతుందని ప్రశ్నించారు. త్వరితగతిన ఉద్యోగులతో చర్చలు జరిపి, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింప చేసి ప్రజా రవాణాను పునరుద్ధరించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని లేనిపక్షంలో ప్రభుత్వం యొక్క వైఫల్యాన్ని క్షేత్రస్థాయిలో ఎండగడతామని హెచ్చరించారు.

# పోషణ లోపం లేని సమాజాన్ని నిర్మిద్దాం

## సంపూర్ణ ఆరోగ్యమే పోషణ పక్షం లక్ష్యం

## డి.చిట్టెమ్మ,సూపర్వైజర్ఐసిడిఎస్ ప్రాజెక్టు దేవరకొండ



**దేవరకొండ, ఏప్రిల్ 23 (జనంసాక్షి)** పోషణ లోపం లేని సమాజాన్ని నిర్మిద్దామని,సంపూర్ణ ఆరోగ్యమే పోషణ పక్షం లక్ష్యమని ఐసిడిఎస్ ప్రాజెక్టు దేవరకొండ ,సూపర్వైజర్ డి చిట్టెమ్మ అన్నారు. దేవరకొండ మండల పరిధిలోని గొట్టిముక్కల అంగన్వాడి కేంద్రంలో గురువారం పోషణ పక్షం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం తల్లులకు పౌష్టికాహారం, సిరి ధాన్యాలు, చిరు ధాన్యాలలో ఉండే పోషక విలువలు ఉపయోగించే విధానం గురించి వివరించారు. అంగన్వాడి కేంద్రాలలో జరిగే ప్రీస్కూల్ సంసిద్ధత కార్యక్రమాలు, ఆటపాటల ద్వారా విద్య మొదలగు అంశాలపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అనిత ,ఉపసర్పంచ్ మాచెర్ల వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముకురోజు రాజు, అంగన్వాడి టీచర్లు పద్మ , అలివేలు, వనిత,చిట్టి, ఆశా కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల క్రమశిక్షణ,విద్యా వికాసానికి తల్లిదండ్రుల పాత్ర సైతం కీలకం



**నేరేడుచర్ల (జనంసాక్షి )** 2025- 26 విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు తల్లిదండ్రులు, ఉపాధ్యాయ, సమావేశం ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అధ్యక్షత నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల క్రమశిక్షణ,విద్యా వికాసానికి తల్లిదండ్రుల పాత్ర సైతం కీలకమైందని ప్రస్తుత వేసవి సెలవుల్లో కుటుంబమే పాఠశాల కావాలన్నారు,విద్యార్థులు దుష్ప్రభావాలకు లోనుకాకుండా చూడాలన్నారు.వారి ఆరోగ్యం, ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు. విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలను వివరించి ప్రగతి పత్రాలను ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ఎం. బాలు చేతులమీదుగా అందించారు. అనంతరం "ప్రపంచ పుస్తక దినోత్సవం" పురస్కరించుకొని నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు గుండెడ్డి సైదిరెడ్డి, దాత పొలిశెట్టి వెంకటేశ్వర్లు విద్యార్థుల భాషానైపుణ్యాల సాధన మరియు దస్తూరి మెరుగుపరుచుకొనుటకు చేతివ్రాత పుస్తకాలను 50మంది విద్యార్థులకు పంపిణీ చేశారు కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్లు చందూలాల్, వెంకటేష్, దేవదాస్ లయన్స్ ప్రతినిధులు కందిబండ శ్రీనివాసరావు, బాల వెంకటేశ్వర్లు, శావయ్య, కొమ్ము సైదులు, భాషోపాధ్యాయులు బికోజీ, రామ్మూర్తి, బాలు, నాగమణి, రషీద్ ఖాన్, నరసింహారావు, ఎన్ వి అష్రోన్ తో, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.




# ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి సిపిఎం

**మోత్కూరు ఏప్రిల్ 23 (జనంసాక్షి)** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సమ్మెను విరమింప చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ఒక ప్రకటన విడుదల చేశారు. మోత్కూర్లోని పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడిన ఆయన, ఆర్టీసీ కార్మికులు 32 డిమాండ్లతో సమ్మె చేపట్టారని తెలిపారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, ఖాళీ ఉద్యోగాల భర్తీ, కార్మికుల బకాయిల చెల్లింపులు, కార్మిక సంఘ ఎన్నికలు నిర్వహించడం, కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయడం వంటి ప్రధాన డిమాండ్లు ఉన్నాయని పేర్కొన్నారు.సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నియమించిన ఐఏఎస్ అధికారుల కమిటీ నాలుగు వారాల గడువు కోరడం సమ్మెను లాగడానికే అని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి, ఉద్యోగులకు భద్రత కల్పించాలని ఆయన కోరారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం కింద ఆర్టీసీకి ఇవ్వవలసిన సుమారు రూ.400 కోట్లను వెంటనే చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న డ్రైవర్, కండక్టర్ పోస్టులను భర్తీ చేసి, ప్రస్తుతం ఉన్న సిబ్బందిపై పనిభారం తగ్గించాలని సూచించారు. కార్మిక సంఘ గుర్తింపు ఎన్నికలు నిర్వహించకపోవడం కార్మిక హక్కులను కాలరాయడమేనని పేర్కొంటూ, ప్రభుత్వం తక్షణమే కార్మిక జేఏసీ నాయకులతో చర్చించి సమ్మెను విరమింప చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా 'ఇస్రం నరేష్' నియామకం

**పెద్దవూర ఏప్రిల్ 23 జనంసాక్షి** సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ నల్లగొండ జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా పెద్దవూర మండలం, తుంగతుర్తి గ్రామానికి చెందిన ఇస్రం నరేష్ నియమితులయ్యారు.నియామక ప్రక్రియకమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు జగితి శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్రం మరియు నల్లగొండ జిల్లా కమిటీల సమిష్టి నిర్ణయం మేరకు ఈ నియామకం జరిగింది. ఈ మేరకు జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు చేతుల మీదుగా నరేష్ నియామక పత్రాన్ని అందుకున్నారు.

**బాధ్యతాయుతంగా పనిచేస్తా: ఇస్రం నరేష్**



ఈ సందర్భంగా ఇస్రం నరేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ ఉపాధ్యక్షులు ఆంజనేయులుకు మరియు కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు సేవ: సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వారికి కావాల్సిన సమాచారాన్ని చేరవేయడంలో ముందుంటానని పేర్కొన్నారు. న్యాయం బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటూ, చట్టం ద్వారా న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంస్థ బలోపేతం కమిటీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ జిల్లాలో సంస్థ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.నరేష్ నియామకం పట్ల తుంగతుర్తి గ్రామస్తులు మరియు కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.



# యంగ్ ఇండియాఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల రహదారి ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

**కల్లూరు ఏప్రియల్ 23(జనంసాక్షి)** కల్లూరు మండల పరిధి చెన్నూరు గ్రామ సమీపాన నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు వెళ్లేందుకు ప్రతిపాదించిన రహదారి స్థలాన్ని ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ ( రెవెన్యూ) కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పరిశీలించారు. అనంతరం ఎర్రబోయినపల్లి గోదాం స్థలాన్ని, రహదారి నిర్మాణానికి కావలసిన భూమి, తదితర అంశాలతో పాటు ఎన్ఎస్పీ ప్రాంతంలోని డంపింగ్ యార్డ్కు ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక రైతులతో మాట్లాడి వారి సమస్యలను, అభిప్రాయాలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులకు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు, తమ దృష్టికి వచ్చిన సమస్యలను రైతులతో మాట్లాడి తక్షణమే పరిష్కరించేందుకు అవసరమైన సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు తాసిల్దార్ బ్రహ్మేశ్వర రావు, ఆర్ఐ సుజాత,సర్వేయర్ ప్రసాద్ రెడ్డి,, ఎర్రబోయినపల్లి సర్పంచ్ పొట్రు శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు రైతులు పొట్రు అర్జునరావు, నల్లగట్ల పుల్లయ్య, ఏఎంసి డైరెక్టర్ దొడ్డపనేని శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పో ట్రు సత్యనారాయణ, పో ట్రూ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# జనగణన 2027 పై వీడియో కాన్ఫరెన్స్

**నూతనకల్ ఏప్రిల్23 (జనంసాక్షి)** జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్, మండల తహసిల్దార్లు, ఎంపీడీవోలతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినారు జనగణన 2027నకు సంబంధించి జనాభా గణన చేయుటకు మొదటగా మండలంలోని బ్లాకులుగా కేటాయించిన ప్రదేశములలో ఉన్న అన్ని గృహములను గణించబడును 10.05.2026 నుండి హౌస్ లిస్టింగ్ ప్రక్రియ ప్రారంభించబడును అలాగే దేశంలోనే మొట్టమొదటిసారిగా సెల్ఫ్ అన్యుమరేషన్ ప్రక్రియను కూడా ఈ యొక్క జనాభా గణనలో ప్రారంభిస్తున్నారు.

ఇందులో కుటుంబ యజమాని స్వయంగా తన ఇంటికి సంబంధించిన వివరాలను ఈ దిగువ చూపిన https://se.census.gov.in వెబ్ సైట్ 26 ఏప్రిల్ నుండి అందుబాటులోకి వచ్చును ఈ లింకు ద్వారా ఓపెన్ చేసుకొని నమోదు చేయవలెను తదుపరి ఆ ఇంటికి వచ్చే ఎనిమినేటర్ కు యజమాని నమోదు చేసినప్పుడు వచ్చే 12 అంకెల ఐడి నెంబర్ ను ఇవ్వవలెను తద్వారా ఆ వివరాలన్నీ కూడా ఆన్లైన్లో నమోదు చేయబడతాయి కావున ఈ యొక్క అవకాశమును మండలంలోని ప్రతి ఒక్కరు వినియోగించుకొనగలరని జనాభా గణన చార్జ్ అధికారిగా తహసీల్దార్ శ్రీనివాసరావు ప్రజలను కోరారు ఇట్టి ప్రక్రియను ఈనెల అనగా ఏప్రిల్ 26.04.2026 నుండి 10.05.2026 వరకు సెల్ఫ్ ఏనుమరేషన్ ప్రక్రియ అందుబాటులో ఉంటుందని వారు తెలిపారు కావున అందరూ సద్వినియోగించుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత, ఆర్ఐ హసన్ అలీ, జిపిఓ లు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు కంట కన్నీరు రాకూడదు

స్వీకరణ సమయంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, తేమ శాతం పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. తూకం ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, తూకం యంత్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. టోకెన్ విధానం ద్వారా రైతులకు సమయాను కూలంగా అవకాశం కల్పించి, ఎవరూ ఎక్కువ రోజులు వేచి ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మిల్ ట్యాగింగ్, రవాణా ఏర్పాట్లు సమన్వయంతో జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 168 కొనుగోలు కేంద్రాల్లో చెక్‌లిస్ట్ విధానం తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి కేంద్రంలో మౌలిక సదుపాయాలు, టోకెన్ విధానం, నాణ్యత పరీక్షలు, తూకం ప్రక్రియ వంటి అంశాలను ప్రతిరోజూ పర్యవేక్షించి లోపాలను వెంటనే సరిదిద్దాలని సూచించారు. అనంతరం కరకగూడెం మండలంలోని కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, ధాన్యం గ్రేడ్, టోకెన్ విధానం, రైతులకు అందుతున్న సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. రైతులకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని అధికారు లను ఆదేశించారు. ఈ పర్యటనలో భాగంగా పినపాక మండలం తోగూడెం గ్రామపంచాయతీ పరిధిలో నిర్మాణంలో ఉన్న గోపాల్‌రావుపేట యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనుల పురోగతిని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భవనాల లేఅవుట్, తరగతి గదులు, వసతి గృహాలు, ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటుపై అధికారులతో చర్చిస్తూ, పనులను నాణ్యతతో, వేగవంతంగా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణం కొనసాగాలని, ఎలాంటి అలసత్వం లేకుండా పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.కరకగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఇన్‌వార్డ్, అవుట్‌వార్డ్ విభాగాలు, రక్తపరీక్ష కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందుతున్న సేవలపై సమగ్రంగా ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేసి సమయపాలన పాటించాలని ఆదేశించారు. మందుల నిల్వ గదిని పరిశీలించి అవసరమైన ఔషధాలు సమృద్ధిగా ఉన్నాయా అనే విషయంపై అధికారులను ప్రశ్నించారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని వడదెబ్బ నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సహా అవసరమైన ఔషధాలను సమృద్ధిగా నిల్వలో ఉంచాలని సూచించారు. ప్రతి రోగికి తక్షణం, నాణ్యమైన వైద్య సేవలు అందేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలకు విశ్వసనీయమైన వైద్య సేవలు అందించడం ఆరోగ్య శాఖ ప్రధాన బాధ్యత అని కలెక్టర్ అన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు, వ్యవసాయ శాఖ అధికారులు, వైద్య శాఖ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# తహసిల్దార్ కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

**ములకలపల్లి ఏప్రిల్ 24 జనంసాక్షి:**
తహశీల్దార్ కార్యాలయం నందు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 లో భాగంగా తహశీల్దార్ భాగ్యలక్ష్మి అధ్యక్షతన కానిస్ట్యుయన్సీ ఎలక్షన్ నాయబ్ తహశీల్దార్ హుస్సేన్ బూత్ లెవెల్ అధికారులకు , బూత్ లెవల్ సూపర్వైజర్ లకు 2026 ఎలెక్టర్ మ్యాపింగ్ గురించి ట్రైనింగ్ మీటింగ్ నిర్వహించనైనది. ఈ మీటింగ్ నందు ములకలపల్లి మండలం నందు ఇప్పటి వరకు ఎలెక్టర్ మ్యాపింగ్ మరియు ప్రోజెనీ యాడింగ్ 86.40% పూర్తి అయ్యిందని, మ్యాపింగ్ పూర్తి కాని లిస్ట్ నందు డబుల్, డెత్, పర్మనెంట్ షిఫ్టింగ్ గురించి డోర్ టు డోర్ వెళ్ళి వివరములు సేకరించి ఏవైనా తొలగింపులు ఉంటే సరిచేసి మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించినారు.



# మోత్కూర్ కస్తూరిబా పాఠశాలలో ఇంటర్ టాపర్లకు ఘనంగా సన్మానం

**మోత్కూరు ఏప్రిల్ 23 (జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన టాపర్ విద్యార్థినిలకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూప్‌లలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థినిలను శాలువాలతో సత్కరించి, ప్రతీ ఒక్కరికీ రూ.5000 నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. విద్యా రంగంలో మరింత అభివృద్ధి సాధించడానికి సిఎస్ఆర్ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల కష్టపడి సాధించిన విజయాలకు ఇలాంటి గుర్తింపు ఇవ్వడం వారి భవిష్యత్తుపై సానుకూల ప్రభావం చూపుతుందని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమం విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, ఇతర విద్యాసంస్థలకు కూడా ఆదర్శంగా నిలిచింది. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినిల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవల్లో అలసత్వం వద్దు:కలెక్టర్



అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత మంది సమయం కాకముందే విధుల నుంచి వెళ్లిపోవడంపై కలెక్టర్ వివరాలను ఆరా తీశారు. అనంతరం డయాలసిస్ కేంద్రం, బ్లడ్ బాంక్ కేంద్రలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు విధి నిర్వహణలో సమయానికి రోగులకు అందుబాటులో ఉండాలనిరోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఓపి విభాగంలో సమయపాలన పాటించని డాక్టర్లను, కాంట్రాక్టు డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని సంబంధిత సూపరెండేంట్ ని ఆదేశించారు. ఇందుకు సంబంధించి పూర్తి నివేదికను అందించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని. గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని. సాధారణ ప్రసవాలు అధికంగా జరిగేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈసందర్భంగా ఆసుపత్రి పారిశుధ్య నిర్వహణపై శానిటేషన్ సిబ్బందిని, నర్సింగ్ ఆఫీసర్లను అభినందించారు. కాయకల్పలో అవార్డ్ పొందాలని ఆకాక్షించారు. మెరుగ్గా పారిశుధ్య పనులను నిర్వహించి ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలోని అత్యవసర విభాగం, ఓపి విభాగం, బ్లడ్ స్టోరేజి విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న ఓపి బ్లాక్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం సిటీ స్కాన్ మిషన్ పని తీరును పర్యవేక్షించారు. టి హబ్ నిర్వహణలో ఉన్న లోపాలను అధికారులతో మాట్లాడి తక్షణమే సమస్యను పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు, సూపరెండేంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఆర్ఎంఓ డాక్టర్ రవి కుమార్, గైనకాలజిస్ట్ డాక్టర్ వనజ, వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు, శానిటేషన్ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అనాజిపురం ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహణ



**మోత్కూరు ఏప్రిల్ 23 (జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం అనాజిపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న విద్యా సౌకర్యాలను వివరించారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తగ్గకుండా ప్రభుత్వ పాఠశాలలో కూడా నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులకు కంప్యూటర్ క్లాసులు నిర్వహిస్తూ ఆధునిక విద్యను అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల చదువులో పురోగతి, హాజరు, ప్రవర్తన వంటి అంశాలపై తల్లిదండ్రులతో చర్చించారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు కూడా సహకరించాలని సూచించారు. విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ మంచి ఫలితాలు సాధించాలని కోరారు.
ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు, ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు.

# విద్యార్థులను చదువులలో రాణించాలి

**చందంపేట జనంసాక్షి ఏప్రిల్ 23**
దేవరకొండ మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో చందంపేట మండలం పోలేపల్లి గ్రామంలో యుపిఎస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చిన్నారులందరికీ నోటుబుక్స్ కిట్ తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ గారి సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జ్, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీమతి కె అనిత గారు పాల్గొని చిన్నారులందరికీ నోట్ బుక్స్ కిట్స్



అందజేసి, నేటి బాలలే రేపటి పౌరులు చిన్నారులందరు బాగా చదువుకొని రాబోవు రోజుల్లో చదువుకున్న స్కూలుకు, గ్రామానికి, ఈ దేశానికి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గాజుల ఆంజనేయులు, ఉఖ నెమ్మికంటి రమాశంకర్, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శిలు సన్నాయిల ఉమామహేశ్వర్, వనం జగదీశ్వర్, సభావాత్ శ్రీకాంత్, జున్ను ఇద్దయ్య, ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.



- న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ
- పుస్తకమే గొప్ప ఆయుధం న్యాయమూర్తుల సమక్షంలో విద్యార్థులకు పుస్తకాల అందజేత
- చదువుతోనే సమాజ వికాసం విద్యార్థులకు భరోసానిచ్చిన న్యాయ సేవా సంస్థ
- అభివృద్ధికి అక్షరమే బాట పుస్తకాలు పంపిణీ చేసిన న్యాయమూర్తులు
- న్యాయ సహాయమే కాదు.. విద్యా సాయమూ మా బాధ్యతే
- మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీమతి కె అనిత

# వినియోగదారుల మన్ననలు పొందాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**
వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించి వారి మన్ననలను పొందాలని సూర్యాపేట మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ ఎల్గూరి ఇందిర వీరయ్య గౌడ్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో నూతనంగా ఏర్పాటు చేసిన రామలింగేశ్వర ట్రేడర్స్, శానిటరీ,ఎలక్ట్రికల్ షాపును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత స్వశక్తితో ముందుకు సాగాలని అన్నారు. వినియోగదారులకి నమ్మకమైన, నాణ్యమైన సేవలను అందించినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చిత్తలూరి కృష్ణ, మాజీ సర్పంచ్ సైదులు, ఎల్గూరి సైదులు, దేవేందర్, సుధీర్, పిచ్చయ్య, సత్తయ్య, మనీ, నిర్వాహకులు చిత్తలూరి సతీష్, శైలజ తదితరులు పాల్గొన్నారు.




## ఎస్బిఐ బ్యాంకు,తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో చలివేంద్రం కేంద్రాలు ఏర్పాటు..!

**మానవత దృక్పథంతో చలివేంద్రం కేంద్రాలను ఏర్పాటు చేసిన గుడిపల్లి సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుకున్న గుడిపల్లి మండల ప్రజలు**

**పి.ఏ.పల్లి,ఏప్రిల్ 23(జనంసాక్షి )**
గుడిపల్లి మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ కున్రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎస్బిఐ బ్యాంకు ఆవరణం మరియు తహసీల్దార్ ఆఫీసు ఆవరణంలో మండల కేంద్రానికి వచ్చే ప్రజల దాహాన్ని తీర్చుకోవడానికి ప్రజల కోసం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ఎండలు బాగా మండుతున్న వేల ప్రజలు అత్యవసరం వుంటేనే ఇండ్ల నుండి బయటకి రావాలని అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి మండలం పలు కార్యాలయంల సిబ్బంది పాల్గొన్నారు.

# చదువే సమాజాన్ని మార్చగలదు

**○ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు**



**మునగాల, ఏప్రిల్ 23(జనంసాక్షి):**
చదివే ప్రతి వ్యక్తి జీవితాన్ని సమాజాన్ని మార్చగలదని మండల విద్యాశాఖ అధికారి పిడతల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంనందు తెలంగాణ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా హాస్టల్ విద్యార్థినిల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో మరియు వసతి గృహాల్లో విద్యార్థిని విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం కోట్ల రూపాయల ప్రత్యేక బడ్జెట్ తో అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తూ ఉచితంగా విద్యావసతిని అందిస్తుందని, విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. వసతిగృహ సంక్షేమ అధికారి నీలమ్మ మాట్లాడుతూ, ఆకలితీర్చే హాస్టల్ గదుల్లోనే విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తు రూపుదిద్దు కుంటుందని, ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు కావలసిన పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ ఉచితంగా నోటు పుస్తకాలు బట్టలు పంపిణీ చేస్తూ.. పాలు పండ్లు గుడ్లు, శాఖాహార మాంసాహార భోజనాన్ని సమతుల్యంగా విద్యార్థులకు అందిస్తూ అన్ని రకాల వసతులతో హాస్టల్లో సకల సౌకర్యాలతో విద్యార్థినీ విద్యార్థులు చదువుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తూ, పేద మధ్యతరగతి వెనకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థిని విద్యార్థుల్ని ప్రోత్సహిస్తుందని, కావున పేద విద్యార్థులు సంక్షేమ హాస్టల్లని సద్వినియోగం చేసుకుంటూ బాగా చదువుకొని తమ పాఠశాలకు, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని సూచించారు. అనంతరం విద్యార్థినిల తల్లిదండ్రులతో కలిసి హాస్టల్ నందు సామూహిక భోజనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, హాస్టల్ విద్యార్థినిలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రైతుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ కు వినతి

**కనగల్లు, ఏప్రిల్ 23(జనంసాక్షి)**
ఐకెపి కేంద్రాలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికార యంత్రాంగం దృష్టి సారించి తక్షణ పరిష్కారం చూపాలని కోరుతూ కలెక్టర్ ఛాంబర్ లో బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ బి చంద్రశేఖర్ కు విన్నతి పత్రం అందజేశా రు. ఈ సందర్భంగా జిల్లా మాజీ అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు వీరెల్లి చందశేఖర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మిల్లర్లతో కుమ్మక్కై తాలు పేరుతో బస్తాకు కిలో చొప్పున కోతలు విధించి రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నారని, ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకోవాలంటే రైతులు అరిగోస పడవలసిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఇదే కాకుండా బస్తాకు 2 రూపాయల చొప్పున రైతులు భరిస్తేనే లారీలు కేంద్రాలకు వస్తాయని లారీల యజమానులు అంటున్నారని దీనితో రైతులు ఆవేదన చెందుతున్నారని అధికారులు క్షేత్రస్థాయిలో సెంటర్లను పరిశీలించి అక్కడ జరిగే సమస్యల కు పరిష్కార మార్గం చూపి రైతులను ఆదుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పిండి పాపిరెడ్డి, మండల అధ్యక్షులు పి బిక్షం, ఒట్టి కోటి శంకర్, కంబాలపల్లి వెంకటేశం తదితరులు ఉన్నారు.

# భానుడి భగభగలకు చండూరు మున్సిపాలిటీ భరోసా..

**అందుబాటులోకి ఉచిత చలి వేంద్రాలు**

**మూగ జీవాల కోసం నీటి తొట్టెలు**




**చండూరు, ఏప్రిల్ 23 (జనంసాక్షి)**
రాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజల దాహార్తిని తీర్చేందుకు మరియు మూగ జీవాల రక్షణ కోసం చండూరు మున్సిపాలిటీ యంత్రాంగం మానవీయ దృక్పథంతో ముందుకు వచ్చింది. గురువారం నాడు చండూరు మున్సిపాలిటీ కార్యాలయం ముందు ఉచిత చలి వేంద్రాన్ని (తాగునీటి కేంద్రం) అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ప్రారంభించారు. డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ నివారణే లక్ష్యంగా.. ప్రస్తుతం తీవ్రమైన ఎండలు ఉన్నందున, ప్రజలు డీహైడ్రేషన్ మరియు హీట్ స్ట్రోక్ వంటి సమస్యల బారిన పడకుండా ఉండేందుకు మున్సిపాలిటీ ఈ చొరవ తీసుకుంది. కార్యాలయానికి వచ్చే ప్రజలు, బాటసారులు ఈ చలి వేంద్రాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరారు. మూగ జీవాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కేవలం మనుషులకే కాకుండా, వేసవిలో నీటి కోసం అలమటించే జంతువులు, పక్షుల అవసరాలను కూడా మున్సిపాలిటీ గుర్తించింది. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో గల వాటర్ ట్యాంకుల వద్ద పక్షులు, జంతువుల కోసం ప్రత్యేకంగా 'వాటర్ టబ్స్' (నీటి తొట్టెలు) ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోడి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం, కౌన్సిల్ సభ్యులు బుషిపాక వాసు, జెల్ల ధనమ్మశ్రీనివాసు, కోడి సుష్మవెంకన్న, కో-ఆప్షన్ సభ్యులు షేక్ ఖలీల్, మొగుదాల సత్తమ్మవెంకన్న తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు వార్డ్ ఆఫీసర్లు జి. శ్రీరాములు, బి. సాయిరాం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎమ్. అరవింద్ రెడ్డి, వాటర్ మెన్స్, బిల్ కలెక్టర్లు, ఎలక్ట్రీషియన్లు, కార్యాలయ సిబ్బంది, ప్రజలు హాజరయ్యారు. ఈ సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ యంత్రాంగం విజ్ఞప్తి చేసింది.

## బైండోవర్ నిబంధనలను అతిక్రమించిన వ్యక్తులకు లక్ష రూపాయల జరిమాన

**తిరుమలగిరి (సాగర్) ఏప్రిల్ 23 ,(జనంసాక్షి):**



గతంలో బైండోవర్ అయిన వ్యక్తులు తరచూ ఇతర నేరాలకు పాల్పడుతుండటంతో తిరుమలగిరి (సాగర్ ) తహసిల్దార్ అనిల్ కుమార్ ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున జరిమానా విధించిన సంఘటన తిరుమలగిరి (సాగర్ ) మండలంలో జరిగింది. ఎస్సై కే వీరశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం జానారెడ్డి కాలనీకి చెందిన జటావత్ ప్రభాకర్ గతంలో పేకాట కేసులో , ఎల్లాపురం గ్రామానికి చెందిన వీరబోయిన రాజు మహిళా వేధింపు కేసులో నేరస్తులు గా ఉన్నారు . పోలీసులు వీరిని భవిష్యత్తులో ఎలాంటి కేసులలో ఇన్వాల్వ్ కాకుండా సంవత్సరం పాటు సత్ప్రవర్తనతో ఉండాలని తిరుమలగిరి సాగర్ తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినారు. వీరిరువురు బైండోవర్ నిబంధనలను అతిక్రమించి ఇతర కేసులలో ఇన్వాల్వ్ కావడంతో వారిని గురువారం తహసీల్దారు ఎదుట హాజరు పరచగా వారికి తహసిల్దార్ ఒక్కొక్కరికి లక్ష రూపాయల జరిమానా లేదా ఒక సంవత్సరం జైలు శిక్ష చేయవలసిందిగా వారెంట్ ను జారీ చేసినాడు . దీనికి నిందితులిద్దరూ లక్ష రూపాయలు చొప్పున నగదు జరిమానాను తహసిల్దార్ కు చెల్లించినారు. బైండోవర్ అయిన వ్యక్తులు ఎవరైనా సరే సత్ప్రవర్తనతో నడుచుకోవాలని, తిరిగి ఎలాంటి నేరాలకు పాల్పడకూడదని ఈ సందర్భంగా తహసిల్దార్ వారిని హెచ్చరించారు.

## రోడ్డు పనులు ప్రారంభం

కనగల్లు ఏప్రిల్ 23 (జనంసాక్షి)
పగిడిమర్రి నుండి కోదండపురం , దే పవారి గూడెం నుండి కొత్త పెల్లి గ్రామాలకు వెళ్లే రోడ్డు పనులను గురువారం జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ మాజీ సర్పంచ్ గోలి జగాల్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సమస్యలతో పాటు, శిథిలావస్థకు చేరుకొని గుంతలు గుంతలుగా మారి బాటసారులు కూడా నడవలేని స్థితిలో ఉన్న రోడ్ల సమస్యలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించి నిధులను మంజూరు చేయడం, వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించడంతో ఈ పనులను ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. రోడ్డుకు ఇరువైపులా చెట్ల తొలగింపు, మట్టిని ఎత్తే పనులు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగవల్లి నాగమణి సైదులు, కోదండపురం సర్పంచ్ వెంకన్న, జాన్ రెడ్డి, నర్సిరెడ్డి, పెద్దిరెడ్డి, సైదిరెడ్డి, గుత్తేదార్ సత్యనారాయణ ఇరుగామాల ప్రజలు ఉన్నారు.



# హాలియాలో జనాభా గణనపై అవగాహన

**హాలియా, ఏప్రిల్ 23 జనంసాక్షి:**
జనాభా గణన దేశ అభివృద్ధికి కీలకమైన ప్రక్రియ అని హాలియా పురపాలక సంఘం కమిషనర్ ఆళ్ళ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఒక ప్రాంతంలో నివసించే ప్రజల సంఖ్యతో పాటు వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులు, జీవన ప్రమాణాలకు సంబంధించిన వివరాలను సేకరించి ప్రచురించడం జనాభా గణనగా పేర్కొన్నారు. భారతదేశంలో మొదటి సారిగా జనాభా గణన 1872 సంవత్సరంలో నిర్వహించబడిందని, అయితే దానికి చట్టబద్ధత లేకపోయిందని తెలిపారు. ఇప్పటివరకు 15 సార్లు గణన నిర్వహించగా, ఈసారి జరగబోయేది 16వ గణన అని చెప్పారు. స్వాతంత్ర్యం తర్వాత ఇది 8వ గణనగా నిలుస్తుందని వివరించారు. ఈసారి గణన పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడడం ప్రత్యేకతగా పేర్కొన్నారు. జనాభా గణన రెండు దశల్లో నిర్వహించబడుతుందని తెలిపారు. మొదటి దశ మే 11, 2026 నుండి జూన్ 9, 2026 వరకు జరుగుతుందని, ఇందులో ఇళ్ల గణన మాత్రమే చేపడతారని చెప్పారు. రెండవ దశ ఫిబ్రవరి 9, 2027 నుండి ఫిబ్రవరి 28, 2027 వరకు కొనసాగుతుందని, ఇందులో వ్యక్తిగత వివరాలు నమోదు చేస్తారని తెలిపారు. ఈసారి ప్రజలకు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం కల్పించామని చెప్పారు. ఏప్రిల్ 26 నుండి మే 10, 2026 వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక అంతర్జాల వేదిక ద్వారా నమోదు చేసుకోవచ్చని సూచించారు. మొదట అంతర్జాల దర్శిని తెరిచి, సంబంధిత వేదికను ప్రవేశించి, రాష్ట్రం ఎంపిక చేసి, భద్రతా సంకేతాన్ని నమోదు చేయాలి. అనంతరం ఇంటి యజమాని పేరు, దూరవాణి సంఖ్య నమోదు చేస్తే ఒకసారి ఉపయోగించే సంకేతం వస్తుంది. దానిని నమోదు చేసి ధృవీకరించాలి. తర్వాత జిల్లా, తపాలా సంఖ్య, గ్రామం లేదా పట్టణం వివరాలు నమోదు చేసి, పటంలో ఇంటి స్థలాన్ని గుర్తించాలి. ఇంటి వివరాలకు సంబంధించిన ప్రశ్నలకు పూర్తిగా



సమాధానాలు ఇచ్చి సమర్పిస్తే ఒక ప్రత్యేక సంఖ్య లభిస్తుందని తెలిపారు. ఆ సంఖ్యను భద్రపరచుకుని గణనాధికారి ఇంటికి వచ్చినప్పుడు చూపించాలని సూచించారు. వారు పరిశీలించి తుది సమర్పణ చేస్తే ప్రక్రియ పూర్తవుతుందని కమిషనర్ వివరించారు.



## అంగన్వాడి పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం

**చింతలపాలెం(జనంసాక్షి)**
చింతలపాలెం మండలం,వజినేపల్లి గ్రామ పంచాయతీ ఆఫీస్ లో అంగన్వాడి పిల్లలకు వీడ్కోలు మీటింగ్ లో భాగంగా అంగన్వాడీలలో ప్రీ-స్కూల్ విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి,సర్టిఫికెట్ ఇచ్చి వారిని స్కూల్ విద్యకు సన్నద్ధులను చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కొండపల్లి సుందర్ రావు,ఉప సర్పంచ్ రామిశెట్టి హరీష్ అదే విధంగా వార్డు మెంబర్లు,ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు,ఆయమ్మ లు పాల్గొనడం జరిగింది.

## పచ్చి రొట్ట ఎరువుల వినియోగం పాటించినప్పుడే రైతులకు అధిక దిగుబడి శాస్త్రవేత్త కిరణ్

**పెన్ పహాడ్, ఏప్రిల్ 23 ( జనం సాక్షి ) :**
పచ్చి రొట్ట ఎరువుల వినియోగం పాటించినప్పుడే రైతులకు అధిక దిగుబడి,రైతులు రసాయన ఎరువులపైనే ఆధారపడకుండా సమగ్ర ఎరువుల యాజమాన్యాన్ని పాటించినప్పుడే భూసారం దెబ్బతినకుండా ఉంటుందని గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త ఏ. కిరణ్ అన్నారు. మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో రైతులకు 'సమగ్ర ఎరువుల వినియోగం'పై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. మట్టి నమూనాలను సేకరించేటప్పుడు రైతులు పాటించాల్సిన శాస్త్రీయ పద్ధతులను వివరించారు. పొలంలో సరైన పద్ధతిలో మట్టిని సేకరించి పరీక్ష చేయించడం ద్వారా నేలలో ఏయే పోషకాలు తక్కువగా ఉన్నాయో తెలుసుకోవచ్చని, దాని ఆధారంగానే ఎరువులు వాడాలని సూచించారు. సమగ్ర పోషక యాజమాన్యంలో భాగంగా పచ్చిరొట్ట ఎరువుల వినియోగంపై ఆయన ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. పచ్చిరొట్ట పంటలను భూమిలో కలియదున్నడం వల్ల నేల భౌతిక స్థితి మెరుగుపడుతుందని తెలిపారు. దీనివల్ల రసాయన ఎరువుల ఖర్చు తగ్గడమే కాకుండా, భూమి సారవంతం పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కొంపెల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ నిర్వహణ

**మునుగోడు ఏప్రిల్ 23 (జనంసాక్షి):**
మండలంలోని కొంపెల్లి గ్రామం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ ఉపసర్పంచ్ శ్రీ వెదిరె విజేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యతోనే భవిష్యత్తు బాగుపడుతుందని, ప్రతి



విద్యార్థి క్రమశిక్షణతో చదువుకుని మంచి స్థాయికి చేరుకోవాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు కూడా తమ పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. అనంతరం, విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ప్రోగ్రెస్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థుల ప్రగతి, హాజరు, ప్రవర్తన వంటి అంశాలపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ గూడపూర్ వెంకట్ నారాయణ మాట్లాడుతూ, పాఠశాలలో జరుగుతున్న విద్యా కార్యక్రమాలు, విద్యార్థుల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. తల్లిదండ్రులు పాఠశాలతో కలిసి పనిచేస్తే విద్యార్థుల భవిష్యత్తు మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు జాల బాలరాజు, పద్మావతి, జ్యోతి, విజయలక్ష్మి, సతీష్ కుమార్, గేర నర్సింహ, సుధాకర్ రెడ్డి, స్వాతి, శరత్ కుమార్, కోటయ్య, రేణుక, ధనలక్ష్మి, శైలజ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పీఆర్సీ డీఏలను వెంటనే విడుదల చేయాలి

### బీసీటీయు ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

సూర్యాపేట (జనంసాక్షి):
బీసీటీయు ఆధ్వర్యంలో జిల్లా క్యాలెండర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీటీయు రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని ప్రకటించి, నిలిచిపోయిన డీఏలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. పీఆర్సీ, డీఏల విడుదలలో ఆలస్యం చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో బీసీటీయు జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ సైదులు గౌడ్, ప్రధాన కార్యదర్శి నేరేళ్ల దేవరాజ్, కోశాధికారి మండల సైదులు, గౌరవ అధ్యక్షులు పోతురాజు నరసయ్య, సాంస్కృతిక జిల్లా కన్వీనర్ సూర్య, నాయకులు పొడిశెట్టి శ్రీధర్, ఎ.రామకృష్ణ, బట్టుపల్లి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు .



## శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 24వ వార్షికోత్సవ ము

**హాలియా జనంసాక్షి ఏప్రిల్ 23**
అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 24వ వార్షిక కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు గురువారం నాడుబ్రాహ్మణుల సాన్నిధ్యంలో గణపతి పూజ, హోమం, ఎదుర్కోలు ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నదానం పొందించారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా కళ్యాణం గ్రామ శ్రేయస్సుకు మూలంగా నిలిచిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ ఉత్సవంలో గ్రామ సర్పంచ్ బ్రహ్మానంద రెడ్డి, గార్లపాటి గోవర్ధన్, పంగ వెంకటేశ్వర్లు, కంచోజు కృష్ణమాచారి, చిట్టిపోలు వెంకన్న సేటు, పాతనబోయిన సురేష్, ఉడుతూరి భాస్కర్ రెడ్డి, అంజిరెడ్డి, పల్లె శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం నూతన కమిటీ ఎన్నిక



**చిలుకూరు,ఏప్రిల్ 23(జనంసాక్షి):**
మండల కేంద్రంలో గురువారం సమాచార హక్కు రక్షణ చట్టం 2005 చిలుకూరు మండల నూతన కమిటీని కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం అంజి, కోదాడ మండల గౌరవ సలహాదారు అమరబోయిన వీరబాబు, బత్తుల శీను ఆధ్వర్యంలో చిలుకూరు మండల నూతన కమిటీని ఎన్నుకన్నారు. చిలుకూరు మండల ఆర్టిఐ ప్రెసిడెంట్ నూకపంగు వినోద్,వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరి వంశీ క్రిష్ణ, వైస్ ప్రెసిడెంట్ మండవ వీరబాబు, జనరల్ సెక్రటరీ మల్లెపంగు ఉపేందర్,జాయింట్ సెక్రెటరీ కందుకూరి కృష్ణమూర్తి,ఆర్గనైజర్ షేక్ మీరా,కో ఆర్గనైజర్ కోల శ్రీను, కోఆర్డినేటర్ సిద్దెల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోసం ప్రత్యేక పూజలు



**నల్లగొండ ప్రతినిధి,ఏప్రిల్ 23,జనంసాక్షి:**
తెలంగాణ రాష్ట్రజనసేన నాయకులు, కార్యకర్తలు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కుదుటపడాలని కోరుతూ నల్గొండలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ మరియు కోఆర్డినేటర్ మేకల సతీష్ రెడ్డి ఆదేశాల మేరకు, గురువారం నల్గొండ జిల్లా వీటీ కాలనీలోని పంచముఖ హనుమాన్ ఆలయం వద్ద 51 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసైనికులు పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని, అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థనలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో వీర మహిళ జనసేన నాయకురాలు సి. హెచ్. రేఖ, జనసేన నాయకులు మధు, సురేష్, లక్ష్మణ్, బత్తుల మల్లేష్, కప్పల నవీన్ గౌడ్, వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నకు భరోసా.. 48 గంటల్లోనే ధాన్యం పైసలు జమ!

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 23 (జనంసాక్షి):** రైతులు తమ ధాన్యాన్ని సులభంగా విక్రయించుకునేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం భూదాన్ పోచంపల్లి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. పట్టణ పరిధిలోని రేవణపల్లి, మండలంలోని జలాల్‌పూర్, శివారెడ్డి గూడెం, జూలూరు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో 48 గంటల్లో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ, మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్, సర్పంచులు కాసుల అంజయ్య గౌడ్, బొక్క మల్లారెడ్డి, డిసిసి వైస్ ప్రెసిడెంట్ కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పర్సన్ ఇంచార్జ్ కె. వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 101 మంది విద్యార్థినులకు హెచ్ పి వి టీకాలు

**పెన్‌పహాడ్, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :**
మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతమైంది. మండల పరిధిలోని అనాజిపురం ఆదర్శ పాఠశాలతో పాటు వివిధ గ్రామాల పాఠశాలలకు చెందిన 101 మంది విద్యార్థినులు ఈ టీకాను సద్వినియోగం చేసుకున్నారు.వ్యాక్సినేషన్ వివరాలను వైద్యాధికారి డాక్టర్ రాజేష్ వెల్లడిస్తూ.. దోసపహాడ్ బీసీ వెల్ఫేర్ స్కూల్‌లో 28 మంది, మోడల్ స్కూల్ అనాజిపురంలో 17 మంది, కేజీబీవీలో 15 మందితో పాటు మొత్తం 9 పాఠశాలల్లో విద్యార్థినులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 215 మందికి ఈ రక్షణ కల్పించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ తాడూరి వెంకన్న, హెల్త్ అసిస్టెంట్ వెంకటరమణ, ఎంఎల్ హెచ్ పిలు, ఏఎన్ఎంలు, పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

### వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ లెజెండ్ వారి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**హుజూర్ నగర్, (జనంసాక్షి):** వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ లెజెండ్ వారి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. గురువారం పట్టణంలోని శ్రీ రాఘవేంద్ర సూపర్ మార్కెట్ ఎదుట దాతల సహకారంతో వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ లెజెండ్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రం వద్ద మజ్జిగ దాత గుండా శ్రీనివాస్ భార్య జ్యోతి ల కుమార్తె మహతి పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ జోనల్ చైర్మన్ కరాలపాటి పాపారావు మాట్లాడుతూ దాతల సహకారంతో మజ్జిగ, ప్రతి అమావాస్య అన్నదాన వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. జిల్లాలో వాసవి క్లబ్ ఒ వాసవి వనిత క్లబ్ మంచి పేరు తెచ్చుకున్నారు. స్టేట్లో బెస్ట్ క్లబ్ అవార్డు 2025 న రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ ఉప్పల రామ్ నరేష్, వాసవి క్లబ్ అధ్యక్షుడు వీరవెల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వర్లు, కోశాధికారి కాళంగి నరసింహారావు, వాసవి వనిత క్లబ్ లెజెండ్ జోనల్ చైర్మన్ పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు, వాసవి వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పెనుగొండ రాజ్యలక్ష్మి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వెచ్చ శ్యామల, కోశాధికారి ఆరేటి వెంకటలక్ష్మి, వరగాని శ్రీనివాసరావు, చేపూరి అనంత రాములు, ఉప్పలంచు సతీషు, కామిశెట్టి శేఖర్, దోర్నాల దయాకర్, కనమర్లపూడి ఆదినారాయణ, ఇరుకుల్ల దుర్గాప్రసాద్, వీరవెల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ బడులే పిల్లల భవితకు బంగారు బాటలు!

**పెద్దబావి సర్పంచ్ వేల్పుల రజిత శ్రీరాములు పిలుపు**

**మోటకొండూరు, ఏప్రిల్ 23(జనం సాక్షి):**
ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని పెద్దబావి (శాకంపల్లి) గ్రామ సర్పంచ్ వేల్పుల రజిత శ్రీరాములు కోరారు. మోటకొండూరు మండల పరిధిలోని పెద్దబావి గ్రామంలో బుధవారం మాటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ రజిత శ్రీరాములు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటుబుక్కులు, నాణ్యమైన మధ్యాహ్న భోజనంతో పాటు ఆటాపాటల్లో కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరవెల్లి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. మాటూర్ ఉన్నత పాఠశాల గత పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుగ్యాల లోకేష్ కుమార్, ఇల్లెందుల నరేందర్, గ్రామస్తులు ఉపేందర్, జోగయ్య, అశోక్, సురేష్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ బృందం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పాఠశాలల ప్రయోజనాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

### వాసవిమాత జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించడం పట్ల హర్షం



**సూర్యాపేట (జనంసాక్షి):**
వాసవి మాత జయంతిని రాష్ట్ర పండు గగా గుర్తింపు ఎంతో శుభ పరిణామ మని,ఆర్యవైశ్య సామాజిక వర్గానికి దక్కిన గౌరవమని శ్రీవాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీవాసవి మాత జయంతిని ప్రతి ఏటా వైశాఖ శుక్ల పక్ష దశమినాడు రాష్ట్ర అధికారిక పండుగగా నిర్వహించాలని జీవో జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి వర్గానికి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ నెల 26న వాసవి జయంతి వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని కోరారు.ఈ వేడుకల నిర్వహణకు పర్యాటక, సాంస్కృతిక శాఖను నోడల్ విభాగంగా ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు, కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి రాజకీయ కుట్రలు పక్కన పెట్టాలి

**బీఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్**



**నల్లగొండ ప్రతినిధి, ఏప్రిల్ 23, జనంసాక్షి:** కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్య మంత్రి గట్టి చెంపపెట్టుగా మారిందని బీఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రామవత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ నల్లగొండలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,రాజకీయ కక్షసాధింపు కోసం ప్రభుత్వ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్న తీరును హైకోర్టు తీర్పు ఎండగట్టిందన్నారు. ఇప్పటికైనా రాజకీయ కుట్రలు పక్కన పెట్టి రైతుల ప్రయోజనాల కోసం పని చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.రెండున్నరేళ్లుగా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వం వెంటనే స్పందించి, మేడిగడ్డ బ్యారేజీలో దెబ్బతిన్న రెండు పిల్లర్లను మరమ్మతు చేసి రాష్ట్రంలోని రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.ఇలాంటి చర్యల ద్వారా రైతాంగానికి నష్టం కలిగితే ప్రజలే తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే లు,ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోర్టులలో మౌలిక వసతుల కల్పన కు కృషి చేస్తా



**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
హుజూర్ నగర్ న్యాయస్థానాలలో మౌలిక వసతుల కొరతతో పాటుగా సిబ్బంది కొరత కూడా ఉన్నట్లుగా తన దృష్టికి వచ్చిందని ఆ సమస్యలను స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ సాముల రాంరెడ్డి సహకారంతో పరిష్కరించడానికి కృషి చేస్తానని బార్ అసోసియేషన్ అధ్యక్షులు నారపరాజు శ్రీనివాసరావు తెలిపారు. గురువారం బార్ అసోసియేషన్ హాల్ నందు జరిగిన పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ న్యాయ పీఠానికి న్యాయవాదులకు మధ్య సత్సంబంధాలు కొనసాగించాలని అప్పుడే న్యాయస్థానాలలో అన్ని పనులు సజావుగా సాగుతాయని ఆయన అన్నారు. కోర్టు సిబ్బందికి న్యాయవాదులకు మధ్య ఏదైనా సమస్య ఉత్పన్నమైతే దాన్ని సామరస్య పూర్వకంగా పరిష్కరిస్తానని ఆయన న్యాయవాదులకు హామీ ఇచ్చారు. న్యాయవాదులు కూడా విషయ పరిజ్ఞానం లేకుండా ఇతరుల పట్ల దురుసు గా ప్రవర్తించవద్దని ఆయన హితవు పలికారు. మొదటగా సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావును ప్రోటెమ్ స్పీకర్ గా ఎన్నుకోవడంతో ఆయన బార్ అసోసియేషన్ కార్యవర్గము చేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల అధికారులు ఎంఎస్ రాఘవరావు, వట్టికూటి అంజయ్య లు ఎన్నికలలో గెలిచిన కార్యవర్గానికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా నారపరాజు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా జక్కుల వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆర్ వి రమణారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా కోలా రమాదేవి, గ్రంథాలయ కార్యదర్శిగా ధూళిపాల శ్రీనివాసరావు, కోశాధికారిగా గొట్టె ప్రశాంత్, క్రీడల మరియు సాంస్కృతిక కార్యదర్శిగా రామావత్ అడవి రాముడు, కార్యవర్గ సభ్యులుగా షేక్ మౌలాభి, చిట్టిపోతుల రమేష్, షేక్ నాగపాష, బుడిగ నరేష్, జక్కుల నవీన్, భూక్య నాగరాజు నాయక్, నర్సింగ్ సతీష్, ల చేత ప్రోటెమ్ స్పీకర్ కాల్వ శ్రీనివాసరావు పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పెద్ద ఎత్తున న్యాయవాదులు, వివిధ రంగాలకు చెందిన పుర ప్రముఖులు నూతన కార్యవర్గాన్ని శాలువా, గజమాలలు, పూలదండలు, బొకే ల తో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు కార్యక్రమానికి హాజరైన వారికి మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ లు, పీపీ లు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.